జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 18 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 344 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:26 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ముంబై క్లైమెట్ వీక్ సదస్సుకు సీఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ముంబై బయలుదేరి వెళ్లారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో మూడు రోజుల పాటు జరిగే ముంబై క్లైమెట్ వీక్ లో పాల్గొంటారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రత్యేక

మిగతా1 2లో..

## 20న గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్-2026

### ప్రారంభ కార్యక్రమానికి సీఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి

మిగతా 2లో..

## కృత్రిమ మేధ కళ్లద్దాలు

### ఏఐ అద్దాలతో దర్శనమిచ్చిన ప్రధాని మోడీ

ముంబై,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): భారత్ ఆతిథ్యమిస్తున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సదస్సు జరుగుతోన్న వేళ మన స్టార్టప్ 'సర్వం ఏఐ' చేసిన ప్రకటన వార్తల్లో నిలిచింది. త్వరలో ఏఐ స్మార్ట్ గ్లాసెస్ తీసుకువస్తామని వెల్లడించింది. ఆ అద్దాలు ధరించిన ప్రధాని మోదీ ఫొటో ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారింది. కాగా...కృత్రిమ మేధ రంగంపై విస్తృతంగా

మిగతా 12లో..



## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

### వ్యక్తి గురించి తెలుసుకోకుండా మోసపోతే ఎలా?

### కేసు విచారణ సందర్భంగా సుప్రీం హితోక్తులు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): నేటి కాలంలో సోషల్ మీడియా, మ్యాట్రిమోనీ సైట్ల ద్వారా పరిచయాలు పెరిగి మోసపోతున్న ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత

మిగతా 12లో..




హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఇప్పటికే అనేక ప్రముఖ లైఫ్ సైన్సెస్ సంస్థలు హైదరాబాద్ నగరం గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీఎస్) స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్తు దృష్ట్యా భారత్ ఫ్యూచర్ సిటీలో జీసీసీల కోసం ప్రత్యేక జోన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. ముఖ్యంగా అంతర్జాతీయ లైఫ్ సైన్సెస్ సంస్థల ఇన్నోవేషన్ సెంటర్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయోఏసియా -2026 సదస్సు సందర్భంగా పలు అంతర్జాతీయ జీవ విజ్ఞాన సంస్థల ఉన్నతాధికారులు, ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పెట్టుబడులపై చర్చించారు.

# క్యాపబుల్ సెంటర్‌గా హైదరాబాద్

## గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం
- జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్
- లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం
- ఇప్పటికే హైదరాబాద్‌లో ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు
- బయో ఏషియా సదస్సులో విదేశీ ప్రతినిధులతో సీఎం చర్చలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యా సంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరా బాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషి యా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడు తూ.. ముందస్తు విజన్, పాలసీతో ముందుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరా ల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో

మిగతా 2లో..

### 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం

#### కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

#### కేబినెట్‌లో మార్పులు, చేర్పులుపై ఊహాగానాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ

మిగతా 12లో..

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

### క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి

### ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం

### నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్

### కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ

### మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశు ద్ధ్యంపై ప్రత్యేక

మిగతా 2లో..



# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

### మార్చి చివరినాటికి లబ్ధిదారుల ఎంపిక

### అసంపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం

### యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక

### ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ

### నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన వారికికి ఇందిరమ్మ ఇండ్లు

### హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి,

మిగతా 2లో..

### వరంగల్ జిల్లాలో కాంగ్రెస్

# క్లీన్‌స్వీప్

- పది మున్సిపాలిటీల్లో హస్తం హవా
- అన్నింటా కాంగ్రెస్ చైర్మన్ల ఎన్నిక

బీఆర్ఎస్ ఖాతాలో ఇంద్రేశం

మరో మూడు చైర్మన్ల ఎంపిక వాయిదా



వరంగల్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొత్తం 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఆ జాబితాలోని 10 మున్సిపాలిటీలలో ఆ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. ఇక హంగ్ ఏర్పడిన తొర్రూర్, జనగామ మున్సిపాలిటీలు లక్కీ డ్రా ద్వారా చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తొర్రూరు, జనగామలో సోమవారం పరస్పర విమర్శలు, ఆరోపణల మధ్య ఉద్రిక్తత నెలకొంది. అయితే అనూహ్యంగా ఇక్కడ ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మంగళవారం తిరిగి ఎన్నికల నిర్వహించారు. జనగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా బాలామణి (కాంగ్రెస్), వైస్ చైర్మన్: పర్వతాలు (బీఆర్ఎస్)

మిగతా 2లో..

### ప్రత్యూష కేసులో సిద్ధార్థరెడ్డికి చుక్కెదురు

#### నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి): సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్దార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం

మిగతా 12లో..

### మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

#### ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల

మిగతా 12లో..

### తెలంగాణ భవన్‌లో ఘనంగా కేసీఆర్

# జన్మదిన వేడుకలు

- 72 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ నేతలు
- తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలు, డాక్యుమెంటరీ విడుదల
- కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్న మాజీమంత్రి తలసాని
- ముమ్మాటికీ కేసీఆర్ మాత్రమే తెలంగాణ జాతిపిత: కేటీఆర్
- కేసీఆర్‌కు సీఎం రేవంత్, తదితరుల శుభాకాంక్షలు



హైదరాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , యువ నాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ 72 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమం నేపథ్యంతో రూపొందించిన పాటలు, డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి గా కేసీఆర్‌చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.పదేళ్ల పాలనలో దేశం అబ్బురపడే విధంగా అనేక పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# సంపాదకీయం

## వన్యప్రాణులను కాపాడుకుందాం!

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్దిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు



మొదటిపేజీ తరువాయి..

పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడు తున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.

అలాగే చాలాచోట్ల బోగస్ లబ్ధిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ,నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్థుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చే?స్తున్నామని ,వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలో స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు వంటి వివరాలతో పదిరోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్ధిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించి ఆ లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అంతకుముందు ఖర్చుచేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని , అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్నఅర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్ధిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కే కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఓర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్,ఆర్, ఆర్, – ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బిలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## 20న గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్-2026

మొదటిపేజీ తరువాయి..

హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనిబాలాదేవి లు ఆహ్వానించారు. ÷లంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కీడలల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్సిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

## ముంబై క్లైమెట్ వీక్ సదస్సుకు సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంబై కార్యక్రమానికి హాజరవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, హైదరాబాద్ విస్తృత ప్రగతి, పరిపాలన సంబంధిత అంశాల్లో రాష్ట్ర విజయాలను ఈ వేదికపై వివరించనున్నారు. ఫిబ్రవరి 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు ముంబై క్లైమెట్ వీక్ జరుగనుంది. ఈ అంతర్జాతీయ సదస్సు బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో కన్వెన్షన్ సెంటర్ లో జరుగనుంది. మహారాష్ట్ర ప్రభుత్వం, ముంబై కార్పొరేషన్ భాగస్వాములుగా సదస్సు జరుగునుండగా ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

# క్యాపబుల్ సెంటర్‌గా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన




పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఏఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు.ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీా ఉ అఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఏఐ ఎ÷-లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీా విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు, కంపెనీలు పెట్టాలని యోచించే గ్లోబల్ ఇన్వెస్టర్లకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ మహానగరంలో ఇప్పటికే ఎన్నో లైఫ్ సైన్సెస్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్)లను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. ఇదే విషయమై మరింత లోతుగా దృష్టి సారించడానికి, గ్లోబల్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు ఇన్నోవేషన్ సెంటర్‌లను సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫ్యూచర్ సిటీలో జిసిసిల కోసం ఒక ప్రత్యేక జోన్‌ను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026 జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్... లైఫ్ సైన్సెస్ రంగంలో గ్లోబల్ కంపెనీల ప్రతినిధులు, ఎగ్జిగ్యూటివ్‌లతో భేటీ అయ్యారు.ఫ్రాన్స్ లో తన ప్రపంచ ప్రధాన కార్యాలయంతో సనోఫీ నుండి విడిపోయిన గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెల్లా హెల్త్‌కేర్, దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఏఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రైడెన్స్ ఐఎన్సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

## రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

మొదటిపేజీ తరువాయి..

దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్



ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో కాంగ్రెస్

# క్లీన్‌స్వీప్

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికయ్యారు. తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్: తూనం శ్రవణ్ (కాంగ్రెస్)వైస్ చైర్ పర్సన్: రజిని ఎన్నికయ్యారు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్: కుండేటి రాజకుమారి వైస్ చైర్మన్: లావణ్య ఎన్నికయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్: బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్: శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఇదిలావుంటే తొర్రూరు మున్సిపాలిటీ పీఠం బీఆర్ఎస్‌కు దక్కకుండా ఉండాలని కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడిందని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో చైర్మన్ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించు కునేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నిందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు వెళ్లకుండా ఇంచార్జిలు మధుసూదనాచారి, సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. తొర్రూరు వెళ్లకుండా మహబూబాబాద్‌బులోనే సత్యవతి రాథోడ్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఇక మధుసూదనచారిని హన్మకొండ శాంతినికేతన్ అపార్ట్‌మెంట్‌లో సుబేదారి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. నిన్న ఉద యం 10 గంటలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొమ్మిది మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి తొర్రూరుకు చేరుకున్నారు.

## పెట్రోల్ పోసి మహిళ హత్యకు పన్నాగం

ద

మహబూబాబాద్,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి): వివాహితను ఓ ఉన్మాది హత్య చేసేందుకు యత్నించిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు మండలానికి చెందిన ఓ మహిళ తన భర్తతో మనస్పర్థల కారణంగా వేరుగా ఉంటుంది. ఇద్దరు పిల్లలను వసతిగృహంలో చదివిస్తూ స్థానికంగా కూరగాయల దుకాణం నడిపిస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో అంజయ్య అనే వ్యక్తి.. సదురు మహిళతో సాన్నిహిత్యం పెంచుకున్నాడు. తనను వివాహం చేసుకోవాలని ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె తనకు ఇది వరకే వివాహమైందని.. భర్త, పిల్లలు ఉన్నారని చెప్పి హైదరాబాద్‌కు మకాం మార్చింది.

తెలంగాణ ప్రభుత్వము
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

పర్యవేక్షక ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ మాల్ (గ్రా), చింతపల్లి (మం), నల్గొండ జిల్లా గారు టెండరు నోటీసు నెం. 15/SE/IC MALL/2025-26, తేది 16.02.2026 ద్వారా Nagarkurnool జిల్లాలోని Timmajipet and Amarabad మండలంలో C.A. land boundary fixing పని అంచనా విలువ: 29.47 లక్షలు. టెండరు డాక్యుమెంట్లు లభ్యమగు కాలం: 18.02.2026 మ. 03.00 గం. ల నుండి 04.03.2026 మ. 03.00 గం. వరకు. టెండర్లు పిలుచు అధికారి పేరు, చిరునామా: పర్యవేక్షక ఇంజనీరు, నీటిపారుదల సర్కిల్, మాల్, చింతపల్లి (మం), నల్గొండ జిల్లా-508245. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం www.tender.telangana.gov.in వెబ్‌సైట్ చూడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజనీర్, నీటి పారుదల సర్కిల్, మాల్, చింతపల్లి (మం), నల్గొండ జిల్లా-508245
R.O.No.15433-PP/CL/ADVT/1/2025-26, Date:17.02.2026

# మళ్లీ వాయిదా పడ్డ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక

• ఎన్నికల ప్రత్యేక అధికారి జీవరత్నం వెల్లడి



**ఖానాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎంపిక ఫోరం లేక మళ్లీ వాయిదా పడిందని మండల ఎన్నికల అధికారి జీవరత్నం తెలిపారు ఈనెల 16న నూతనంగా ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారంతో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎన్నిక జరగాల్సి ఉండగా కేవలం ముగ్గురు కాంగ్రెస్ ఒక స్వతంత్ర అభ్యర్థి నలుగురు హాజరు కావడంతో ప్రమాణ స్వీకారం గావించి ఫోరం లేని కారణంగా తిరిగి మరుసటి రోజు మంగళవారం 17 కు వాయిదా వేశారు ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట 30 నిమిషాల వరకు సమయాన్ని అధికారులు కేటాయించారు అయితే మళ్లీ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో పాటు ఎక్స్ అఫీషు మెంబర్ స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ హాజరై మున్సిపల్ కార్యాలయంలో వేచి ఉండి సమయం మించిపోవడంతో ఎన్నికల అధికారి ఆదేశాలతో వెళ్లిపోయారు అనంతరం ఎన్నికల అధికారి జీవరత్నం మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్లు మాట్లాడుతూ 12 మంది కౌన్సిలర్ సభ్యులు గల మున్సిపల్‌లో రెండవసారి సైతం బిజెపికి చెందిన నలుగురు బిఆర్ఎస్‌కు చెందిన నలుగురు మొత్తం 8 మంది సభ్యులు హాజరు కాకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అభిలాష అభినవ్ కు తదుపరి నిర్ణయం కోసం సమాచారాన్ని అందించామని జిల్లా నుండి రాష్ట్రస్థాయి ఎన్నికల కమిషన్ సమాచారం అందించిన మేరకు రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకే తిరిగి ఎన్నిక తేదీని ప్రకటించడం జరుగుతుందని జీవరత్నం వివరించారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదు

– ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఏర్పాట్ల పరిశీలన
– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**ఖానాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక సోమవారం నిర్వహించాల్సి ఉండగా, కోరం లేకపోవడం వల్ల మంగళవారంకు వాయిదాపడింది దీంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల మంగళవారం ఖానాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలో,శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా మున్సిపాలిటీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సభ్యుల ప్రమాణ స్వీకారాలు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నిక పూర్తి పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ తెలియ జేశారు. ఎన్నికల పరిస్థితులని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎన్నికల అధికారి జీవరత్నం లను కలిసి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు శాంతియుతంగా జరగడం అత్యంత ముఖ్యమని, చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టం చేశారు. ఎస్పి వెంట ఏ ఎస్ పి సాయికిరణ్ ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్లు ఉన్నారు


# అనిల్ జాదవ్ యువ సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**నేరడిగొండ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నెరడిగొండ మండల కేంద్రంలో అనిల్ జాదవ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ జాదవ్ యువసేన అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచులు రవీందర్ రెడ్డి, పెంట వెంకటరమణ,శ్రీకాంత్, విజయ్, మండల శివారెడ్డి తో పాటు పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, జహీర్,జి. సంతోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి) :** ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ కైవసం

• ప్రజా తీర్పును గౌరవించి ఎన్నికల కోసం బిజెపి, బిఆర్ఎస్ కలిసి రావాలి • ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హితవు




**ఖానాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల్లో ఖానాపూర్ పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పును బిజెపి టీఆర్ఎస్ పార్టీలు గౌరవించి చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికల కోసం తమతో పాటు కలిసి రావాలని ఖానాపూర్ అధికార పార్టీ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికలు కోరం లేకపోవడంతో మంగళవారానికి వాయిదా వేయాగ రెండవసారి కూడా బిజెపి బిఆర్ఎస్ కౌన్సిలర్లు రాలేక పోవడంతో ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు బి ఆర్ఎస్ బిజెపిలకు చెందిన కొత్తగా ఎంపికైన కౌన్సిలర్ల తీరుపై మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ ల మధ్య లో డబ్బుల పదవుల బేరం కుదరక చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికల కోసం రాకపోవడం ప్రజాస్వామ్యాన్ని కూని చేసినట్లేనని అన్నారు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ఎన్నికల్లో పాల్గొనవలసిన బాధ్యత కౌన్సిలర్ల పై ఉందని హితవుపాలికారు ప్రతిపక్ష బిఆర్ఎస్ బిజెపి నాయకుల తీరును తప్పు ట్టారు ఇప్పటికైనా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు అందరూ ఎన్నికలకు హాజరై ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన అన్నారు, తమతో కలిసి పని చేస్తామంటే స్వాగతిస్తామని తెలిపారు.

**అభివృద్ధి నిరోధకులు స్థానిక దొరలే :** గత అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి జరగపోవడానికి నిరోధకులు స్థానిక దొరలేనని ఎమ్మెల్యే బోజు పటేల్ అన్నారు ఇటుల జరిగిన కౌన్సిలర్ ఎన్నికల్లో దొరలు అనేక రకాలుగా అభాసు పాలు చేయాలని చూసిన ప్రజాతిర్పును గౌరవిస్తున్నామన్నారు ఈ దొరల కనుసన్నల లోనే బిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ బిజెపి నాయకులు రితిష్ రాథోడ్ లు మెలగడం బాధాకరమన్నారు ఖానాపూర్ కు పట్టిన శని వదలాలంటే వాళ్ళని దూరం పెట్టాల్సిన అవసరాన్ని గమనించాలని కోరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే తో పాటు కౌన్సిలర్లు రాజురా సత్యం నిమ్మల రమేష్ గొర్రె తిరుమల గంగాధర్ సాజిదా బేగం జమాల్ కురిషి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్‌దే కీలక పాత్ర

శ్రీరాంపూర్ ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు





**మంచిర్యాల, 17, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్ ప్రాంతమైన శ్రీరాంపూర్ ఏరియాలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీబిజికేఎస్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర యువ నాయకులు నడిపెల్లి విజిత్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2001 సంవత్సరం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ముందుండి నాయకత్వం వహించి, ఎన్నో ఒడిదుడుగులు ఎదుర్కొని, అనేక పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమై, తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా రాష్ట్ర సాధనకు కృషి చేసిన నాయకుడిగా కెసిఆర్‌ను వారు కొనియాడారు. అనంతరం ఆర్కే--7 గనిలో పనిచేస్తున్న యువ నాయకుడు దార శ్రీనివాస్‌తో పాటు పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీ మరియు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలో చేరగా, వారికి కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు పెట్టం స్వరూపబి లక్ష్మణ్, గుమ్మడి శ్రీనివాసులను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు పెట్టెం లక్ష్మణ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, ఏరియా సెక్రటరీలు సాదుల భాస్కర్, ఉత్తేజి రెడ్డి, తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, వంగ తిరుపతి, సంపత్, ఏలుపల రాజేష్, ఫిట్ సెక్రటరీలు తీగల వెంకటరెడ్డి, రాజు నాయక్, పాదం శ్రీనివాస్, సముద్రాల అన్వేష్, నరేష్, గురుమూర్తి, సల్మాన్, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు





**జన్నారం,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్ ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు.

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,చేపట్టిన అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు.అబద్ధపు హామీలతో గద్దనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని, మునుమందు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ముమ్మాటి సంతోష్,సుతారి వినయ్,జాడి గంగాధర్,భరత్ కుమార్,చెటుపెల్లి సత్యం, శ్రీనివాస్ గౌడ్,సాయిని ప్రసాద్ నేత,తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ :**

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకుడు కొట్టే హరికృష్ణ మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు కానుకగా పెన్నులు, నోట్‌బుక్కులు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు.

# కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బీసీలు ఉద్యమించాలి..!

– బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంచిర్యాలలో కర్పూరి వర్ధంతి సభ



**మంచిర్యాల, 17, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** బీసీల సామాజిక న్యాయ ఆకాంక్షలను దేశ రాజకీయ అజెండాపైకి తీసుకొచ్చిన మహానుభావుడు కర్పూరి ఠాకూర్ అని వివిధ బీసీ సంఘాల నాయకులు కొనియాడారు. కర్పూరి ఠాకూర్ 38వ వర్ధంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల పట్టణంలోని పూలే భవన్‌లో నిర్వహించిన సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. 1970 దశకంలో రెండు సార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కర్పూరి ఠాకూర్ అట్టడుగు మంగలి కులంలో జన్మించి అత్యున్నత స్థాయికి ఎదిగిన బీసీ నాయకుడిగా నిలిచారని నేతలు అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసిన కర్పూరి ఠాకూర్‌ను ఆధిపత్య వర్గాలు కుట్రపూరితంగా పదవి నుంచి దించేశాయని ఆరోపించారు. బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు, చట్టసభల్లో తగిన వాటా వంటి అంశాలను రాజకీయ అజెండాగా మలిచిన ఘనత కర్పూరి ఠాకూర్‌కే దక్కుతుందని వారు స్పష్టం చేశారు. బీసీల ఆకాంక్షలు నెరవేరినప్పుడే రాజ్యాంగ లక్ష్యాలు సాధ్యమవుతాయని కర్పూరి ఠాకూర్ విశ్వసించేవారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు మెజారిటీ వర్గమైన బీసీల హక్కుల విషయంలో వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. కర్పూరి ఠాకూర్ అందించిన పోరాట స్ఫూర్తితో నేటి తరం బీసీలు ఉద్యమించి ప్రభుత్వాల మెడలు వంచి సామాజిక న్యాయాన్ని సాధించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బహుజన ఐక్యవేదిక నాయకులు కామిల్ల జయరావు, సామాజిక ఉద్యమకారులు కైలాసం, అన్నం రమేష్, తాడూరి పోచన్న, రవూఫ్, తూము మోహన్ తదితర వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన



**నేరడిగొండ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి, లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు. రవి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఎల్వీ ప్రసాద్ కంటి ఇనిస్ట్యూట్ వారి ఆధ్వర్యంలో నేరడిగొండ విజన్ టెక్నీషియన్ (వి టీ) ద్వారా డాక్టర్ సాగర్ విజన్ టెక్నీషియన్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలతో వచ్చిన రోగులను పరీక్షించి ముఖ్యంగా రోగులలో వస్తున్న సమస్యలు దగ్గర చూపు, దూరపు చూపు సమస్యలు అదేవిధంగా ముత్య బిందు సమస్యతో బాధపడుతున్న దాదాపు 150 పేషెంట్లను పరీక్షించి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి రోగులకు కంటి అద్దాలను అందజేశారు. ముఖ్యంగా ముత్య బిందు సమస్యతో బాధపడుతున్న వారిని ఉచిత ఆపరేషన్ చేయించడానికి రిమ్స్‌కి రెఫర్ చేస్తున్నట్టు డాక్టర్లు తెలిపారు. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడేపు రవి, పంచాయతీ కార్యదర్శి సిండే దత్తా హరి, కారోబార్ రాజు, వార్డు సభ్యులు, వొర్స. సాయికిరణ్ యాదవ్, మాల రవి, బ్రమ్మం, సార్ల. హరీష్, మురళి గౌడ్, గడ్డం పోత రెడ్డి, బ్రమ్మం గౌడ్, కుప్టి,కుమారి, గాజిలీ, గాంధారి, గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన 50వ డివిజన్ కార్పొరేటర్ పెట్టం స్వరూపకు ఘన సన్మానం



**మంచిర్యాల, 17, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్‌లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నూతనంగా 50వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన బీసీల ముద్దుబిడ్డ పెట్టం స్వరూప (బీఆర్ఎస్) ను మంగళవారంఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో బీసీలు నిర్వహించిన అనేక ఉద్యమాల ఫలితంగా మూడు ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించిన స్థానాల్లో గెలుపొందడమే కాకుండా, జనరల్ స్థానాల్లో కూడా బీసీ అభ్యర్థులు పోటీ చేసి అధిక సంఖ్యలో విజయం సాధించారన్నారు. ఈ విజయానికి కారణమైన బీసీ సమాజానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు చట్టసభల్లో బీసీ జనాభాకు అనుగుణంగా సముచిత ప్రతినిధిత్వం సాధించే దిశగా నిరంతర పోరాటాలు కొనసాగాలని బీసీ సమాజాన్ని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, మేడి శేఖర్, చెలిమెల అంజయ్య, ఎర్రవెల్లి తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆట డాన్స్ షో కి సెలెక్ట్ అయిన జన్నారం నృత్యకారులు



**జన్నారం, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** జీ తెలుగులో అత్యంత ఆదరణ పొందిన ఆట డాన్స్ షో కి సిరి డ్యాన్స్ అకాడమీ నుండి జన్నారం మండలానికి చెందిన రుచిత, సంహిత, సత్యశ్రీలు ఎంపికైనట్లు సిరి డాన్స్ స్టూడియో హైదరాబాద్ నిర్వాహకుడు చిటుమల్ల రాజేష్ తెలిపారు.ఆట డాన్స్ షోలో ప్రముఖ కొరియోగ్రాఫర్ శశి మాస్టర్‌కు చెందిన గ్రూప్ లో డాన్స్ చేయనున్నట్లు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన చిటుమల్ల రాజేష్ హైదరాబాద్ తూము కుంటలో ఏర్పాటు చేసిన సిరి డాన్స్ అకాడమీ నుండి ఎం దరో విద్యార్థులు పలు డాన్స్ షోలకు ఎంపికైనట్లు తెలిపారు.

# శ్రీపాక దైవాధీనం అకాల మరణానికి ఘన నివాళులు అర్పించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు



**మంచిర్యాల, 17, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** సింగరేణిలో వివిధ విభాగాలలో సేవలందించి, సీనియర్ అండర్ మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన శ్రీపాక దైవాధీనం (నివాసం: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని సుప్రభాత్ టౌన్‌షిప్, కొర్రెముల) సోమవారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా మంగళవారం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సంతాప సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, శ్రీపాక దైవాధీనం మన మధ్యలో ఉంటూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ఏ విధంగా ఉద్యమించాలన్న దానిపై అసోసియేషన్‌కు విలువైన సలహాలు అందించేవారని గుర్తు చేశారు. వారి మరణం మనందరి హృదయాలను కలిచివేసిందని తెలిపారు. అలాగే, వారి జీవిత భాగస్వామికి రావలసిన పెన్షన్ అంశంలో అసోసియేషన్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక, పాక దైవాధీనం గారు పలు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ వృద్ధాప్యాన్ని పక్కనపెట్టి సమాజానికి సేవలందించారని అన్నారు. వారి కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సంతాప సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తో పాటు సీనియర్ సిటిజన్ ఈదుల కొమరయ్య, అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. బీరయ్య, కొట్టే మల్లయ్య, ఎం. రాజా నర్సు, ఎస్. లక్ష్మీనారాయణ, ఎ. ప్రభాకర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజా రెడ్డి, హరనాథ్ సత్యనారాయణ, సి.హెచ్. నర్సయ్య, వెంకటయ్య, టి. శ్రీనివాస్, సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొని, శ్రీపాక దైవాధీనం తో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు.

# 18న సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

## - జయంతి వేడుకలు విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): జిల్లాలో ఫిబ్రవరి 18వ తేదీన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ



ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు నాగవరం లోని బంజారా భవన్‌లో జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని గిరిజనులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కార్యక్రమ స్థలంలో అవసరమైన వేదిక, సౌండ్ సిస్టం, కూర్చునే సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జరిగిన సమన్వయ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి, 6,216 మంది మొదటి



సంవత్సరం, 6,437 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత కోసం 10 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. విద్యార్థుల రాకపోకలకు ఆర్టీసీ బస్సులు నడపాలని, కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్, మంచినీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, వైద్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పట్టణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

గద్వాల (ప్రజా జ్యోతీ) ఫిబ్రవరి 17: గద్వాల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుక ఘనంగా.గద్వాల పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద తెలంగాణ జాతిపిత ఉద్యమ ప్రగతి రథసారథి బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాసు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హనుమంతు నాయుడు హాజరై,కేక్ కట్ చేసి,జన్మదిన వేడుకలు జరిపారు.ముందుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.బాసు




హనుమంతు నాయుడు మాట్లాడుతూ..కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం,దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని,తెలంగాణ ఆత్మగౌరవ గర్జన అని పేర్కొన్నారు.కేసీఆర్ అంటే ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం,తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం అని తెలిపారు.కేసీఆర్ ఒక ఉద్యమం ఒక విజన్ యుగ ప్రభంజనం అని వ్యాఖ్యానించారు.యావత్ తెలంగాణను ఏకతాటిపై నడిపి, ఉద్యమం




పుట్టించి,ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం అని అన్నారు.ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం అని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిదర్శనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,చంటన్న,టి ఎన్ ఆర్ జగదీష్,చిత్తరి కిరణ్, మోహన్, రాముడు,కోటేష్, రామకృష్ణ,నరసింహులు, బీచుపల్లి, మోనేష్,గంజిపేట రాజు,సాకి డేవిడ్,బాసు గోపాల్,గాజుల కృష్ణారెడ్డి, నాగరాజు,గోపాల్ రెడ్డి,ముని రెడ్డి,రంజిత్ కుమార్,ఎస్.రాము నాయుడు,తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య, వెంకటేష్,ప్రవీణ్, వంశీ, రాజు,కృష్ణ,రాము,హరి, నరసింహులు,అంజి,చాకలి శ్రీనివాసులు,రవి, రాజేష్,వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకోము..!

## - రాష్ట్ర సగర అధ్యక్షుడు, తెలంగాణ బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ సగర ఘాటు హెచ్చరిక

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి చీర్ల రజినీకి ఇవ్వక పోవడంపై రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు,




తెలంగాణ బీసీ జేఏసీ కో చైర్మన్ శేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం రాష్ట్ర సగర అధ్యక్షుడు శేఖర్ చీర్ల చందర్ రజనీ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు నాయకులు బీసీలను కేవలం ఓటర్లుగా, రాజకీయ యంత్రాలుగా చూస్తున్నారని ఆయన ఆరోపించారు. బీసీలను రాజకీయంగా అణగదొక్కడానికి చైర్‌పర్సన్ నియామకాన్ని ఉదాహరణగా చూపిస్తూ విమర్శించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, చిన్నారెడ్డి కలిసి ఒక బీసీ నాయకురాలిని రాజకీయంగా నమ్మించి అన్యాయం చేశారని ఆరోపించారు. "గ్రామ ఎంపీటీసీగా గెలిచి, ఎంపీపీగా ఎదిగి, అనంతరం శాసనసభలో అడుగుపెట్టిన మీ రాజకీయ ప్రయాణం బీసీల ఓట్లతోనే కాదా?" అంటూ ఎమ్మెల్యే మేఘా రెడ్డిని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్లను నమ్మి బీసీలు ఓట్లు వేశారని, ఇప్పుడు వారిని పక్కన పెట్టడం ద్రోహమని అన్నారు. వనపర్తిలో బీసీలు రాజకీయంగా ఎదగకూడదా? కేవలం ఓటర్లుగానే మిగలాలా? అని ప్రశ్నించారు. "బిచ్చపు పదవులు మాకు అవసరం లేదనీ ఇచ్చిన పదవికి గంటలోపు రాజీనామా చేసి విసిరేశాం" అని స్పష్టం చేశారు. డబ్బులకు అమ్ముడుపోయి అగ్రవర్ణాలకు పదవులు కట్టబెట్టడం తగదని, చీకటి ఒప్పందాలతో రాజకీయాలు చేసే వారికి భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. "దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనీ, బీసీల శక్తి ఏంటో చూపిస్తామని" అని సవాల్ విసిరారు. రేపటి నుంచే కార్యాచరణ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ చీర్ల చందర్ రజనీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆర్ బి ఆంజనేయులు సగర, ప్రధాన కార్యదర్శి గౌరక సత్యం సగర, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రాయుడు సగర, పట్టణ అధ్యక్షులు గోవర్ధన్ సగర, నాయకులు రవి సగర, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తిలో బీసీల రాజ్యాధికారానికి పిలుపు..

## - కాంగ్రెస్ అగ్రకుల నాయకత్వంపై మండిపాటు..!
## - రానున్న ఎన్నికల్లో బీసీ జెండా ఎగరేస్తామన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల వ్యవహారంలో జరిగిన అన్యాయం జరిగిందని బీసీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీలపై అణిచివేతకు ఇక ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని, బహుజన రాజ్యం స్థాపనకు బీసీలు ఐక్యంగా ముందుకు రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో బీసీ వర్గానికి చెందిన నేత చీర్ల చందర్‌కు అన్యాయం జరిగిందని ఖండించారు. కాంగ్రెస్ అగ్రకుల నాయకుల చేత నమ్మక ద్రోహానికి గురైన చందర్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికల్లో బహుజనులతో కలిసి బీసీ జెండా ఎగరేస్తామని తెలిపారు. ఈసారి అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే అభ్యర్థులుగా బీసీలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో బీసీ ఎమ్మెల్యే సాధించేందుకు బీసీ సమాజం సిద్ధమవుతోందని పేర్కొన్నారు. పార్టీలను నిలబెట్టేది, కష్టపడి పనిచేసేది బీసీలేనని, అయితే నిర్ణయాధికారం మాత్రం అగ్రకుల నాయకుల చేతుల్లోనే



ఉండటం విచారకరమన్నారు. బీసీ నాయకులు ఇకనైనా హక్కుగా ప్రశ్నించడం, తమ గౌరవం కోసం పోరాడడం నేర్చుకోవాలన్నారు. డబ్బు రాజకీయాలకు బానిసలుగా ఉండకుండా, స్వయంగా నాయకత్వాన్ని చేపట్టాలని సూచించారు. రాజకీయాలు డబ్బున్నవారికే సొంతం కాదని, సమాజ సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ రాజకీయాల్లో ప్రవేశించే హక్కు ఉందన్నారు. బీసీ నాయకులు ఇతరులను కుర్చీ ఎక్కించేందుకు కష్టపడటం మానేసి, తామే అధికార స్థానాలకు చేరేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామీ, ఉపాధ్యక్షుడు చిట్యాల రాము, బీసీ వర్గ నేత చీర్ల చందర్, బీసీ యువజన సంఘం నాయకులు శివ, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.ఈఆర్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి,వేగంగా పూర్తయ్యేలా సహకరించా ఉన్నారన్నారు.మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు,బిఎల్ వో లు అంకిత భావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయలన్నారు.మల్దకల్,కేటీ దొడ్డి మండలాల్లో






రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు,ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు.బిఎల్ఓ లు మ్యాపింగ్ ప్రక్రియకు లన్నారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు 56.24 శాతం మ్యాపింగ్ పూర్తయిందని,ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 5 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ శాతం తక్కువగా ఉందని, అక్కడ ఏమైనా సమస్యలుంటే పరిష్కరించి ముందుకెళ్లాలన్నారు.విధుల్లో అలసత్వం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,తహసిల్దార్ లు హరికృష్ణ,ఝాన్సీ ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదినవేడుకలు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 17: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా శాంతినగర్ లోబిఆర్ఎస్ పార్టీ వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి మాట్లాడుతూ..తెలంగాణ జాతిపిత ఉద్యమ ప్రగతి రథసారథి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కేసీఆర్ అనే మూడు అక్షరాలు జై తెలంగాణ యుద్ధ నినాదం దశాబ్దాల ఆకాంక్షల ప్రతిధ్వని,తెలంగాణ ఆత్మగౌరవ గర్జన అని పేర్కొన్నారు.కేసీఆర్ అంటే ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్య సూర్యోదయం అని తెలిపారు.కేసీఆర్ ఒక ఉద్యమం ఒక విజన్ యుగ ప్రభంజనం అని వ్యాఖ్యానించారు.యావత్ తెలంగాణను ఏకతాటిపై నడిపి ఉద్యమం పుట్టించి,ఆ ఉద్యమాన్ని రాష్ట్ర ఆవిర్భావంగా తీర్చిదిద్దిన దృఢసంకల్పం అని అన్నారు.ఉద్యమనిర్మాతగా ప్రగతి ప్రదాతగా దేశచరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న మీ జన్మదినం తెలంగాణ ప్రజలకు పర్వదినం అని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని జాతికి మీ నాయకత్వం మరిన్ని దశాబ్దాలు దిశా నిదర్శనం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రజలకు ఎనలేని విశ్వాసం,ఎనలేని ప్రేరణ అయిన ప్రియతమనేత కేసీఆర్ కి మరోసారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ 2026 వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య,పాఠశాల విద్య,రెవెన్యూ, పోలీసు,రవాణా,వైద్య ఆరోగ్యం,విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా





కలెక్టర్ మాట్లాడుతూ,ఫిబ్రవరి 25 నుండి మార్చ్ 16 వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,471 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,366 సెకండ్ ఇయర్ 4,105 మంది ఉన్నారన్నారు.పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్,ఫ్లయింగ్ స్క్వాడ్లు,డిపార్ట్మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు.స్ట్రాంగ్ రూము ను పోలీస్ స్టేషన్ లోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంతో పాటు పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు.పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.తాగునీరు,మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు,అడిషనల్ ఎస్పీ శంకర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు,ఆర్టీసీ అధికారి సునీత,విద్యా శాఖ సహాయ అధికారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో సమూల మార్పు

## -గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ
## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

అచ్చంపేట ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి) సమాజంలో విద్య అభివృద్ధితో సమూల మార్పులు చెందుతాయని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అచ్చంపేట మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీ






లించారు.ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 100% ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు.

విద్యాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు సూచించారు.తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన బాలికల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు

# అకాల మృతితో రామంచ రమేష్‌కి ఎమ్మెల్యే నివాళి




హసన్‌పర్తి,ఫిబ్రవరి-17(ప్రజాజ్యోతి) : హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రామంచ రమేష్ అకాలంగా కన్నుమూయడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గుండెపోటుతో నిన్న రాత్రి మృతి చెందిన రామంచ రమేష్ భౌతిక దేహాన్ని నేడు వారి నివాసంలో దర్శించిన కే.ఆర్. నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీకి, గ్రామాభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. రామంచ రమేష్ అకాల మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంటూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, స్థానిక సర్పంచ్ రామంచ వెన్నెల దయాకర్, నంద లావణ్య, సంతోష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్ యాదవ్, కిసాన్ మండల అధ్యక్షుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు తొకల లక్ష్మి రెడ్డి, బండ చంటి రెడ్డి, విసం సురేందర్ రెడ్డి, మట్టెడ భరత్, మార్కెట్ సంచాలకుడు పల్లె దయాకర్, గొర్రె కిరణ్, రేణిగుంట్ల అశోక్, రామంచ ప్రభాకర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



శాయంపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన సందర్భంగా మంగళవారం గండ్ర దంపతుల ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు మారపల్లి మోహన్, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ఉద్యమ తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పాడిశెట్టి గణేష్, సీనియర్ నాయకులు కోల మచ్చయ్య రంగు మహేందర్ దైనంపల్లి కరుణ్ బాబు మారపల్లి ప్రభాకర్ ఎండి రాజ్ మహమ్మద్ మెరుగుత్తి కరుణాకర్ వార్డు సభ్యులు ఉప్పు రాజు ముంజల నందిని నాగరాజు, తట్ల ప్రవీణ్‌సాయి దైనంపల్లి అరుంధతి రాజు సుమన్ దైనంపల్లి సామల నాగరాజు తదితరులు జన్మదిన వేడుకలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి గోస తీర్చిన ధీరుడు కేసీఆర్

**- దాస్యం వినయ్ భాస్కర్**




హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి): వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ గోత్రనామాలతో కుటుంబ సభ్యుల పేరిట అర్చనలు చేశారు. అనంతరం ఆలయం ఎదుట నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ లతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నిరుపేద విద్యార్థుల ఫీజులు చెల్లించి రశీదులు అందజేశారు. దివ్యాంగులు నిర్వహించిన జన్మదిన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని, 60 ఏళ్ల గోస తీర్చిన ఉద్యమ కెరటం అని పేర్కొన్నారు. 14 ఏళ్ల స్వరాష్ట్ర పోరాటం, 10 ఏళ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని తెలిపారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందాయని చెప్పారు.

## సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం



ఏటూర్ నాగారం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి : బోనస్ విడుదల చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి మండలికి రైతుల పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు మండల కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు తెలిపారు. రైతులు యాసంగి వరి పంట వేసుకున్న పెట్టుబడి సహాయం కోసం ఎదురు చూస్తున్నారని వర్షాకాలం వడ్లు అమ్మిన బోనస్ డబ్బులు విడుదల కావడంపై రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని రఘు అన్నారు. ఈ సమయంలో రైతుల అకౌంట్లో బోనస్ డబ్బులు పడుతున్నాయి అనడంతో మందు బస్తాలకు , కూలీలకు అవుతారని అన్నారు. సన్న వడ్లపై బోనస్ కోసం రూ.514.36 కోట్లు విడుదలచేసి సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం వానాకాలంలో సన్న వడ్లు అమ్మిన 2.17 లక్షల మంది రైతులకు బోనస్‌ని రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది అన్నారు.

# జన హృదయనేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిరంతరం కృషిచేసి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కొనియాడారు. రైతు సంక్షేమం పేదల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన రాష్ట్ర అభివృద్ధి కి బాటలు వేసిందన్నారు. తెలంగాణ గర్వకారణమైన నాయకుడి ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దిశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదని తెలంగాణ ప్రజలకు నీళ్లు నిధులు నియమకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. అలాగే రైతుబంధు మిషన్ భగీరథ ఆరోగ్యశ్రీ విస్తరణ గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కెసిఆర్ ఎప్పటికీ మా మదిలో గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ గౌడ్, పెద్ది తిరుపతిరెడ్డి,ఆరెపల్లి రాజయ్య, పోతు లింగారెడ్డి, దొంతి కృష్ణారెడ్డి , తంగేళ్లపల్లి జంపయ్య, తంగళ్ళపల్లి శ్రీనివాస్, కుక్కల చంద్రయ్య, కుక్కల రాజు, రేగూరి రమణారెడ్డి, రావుల రాములు, రావుల రాకేష్,గూటం రమణారెడ్డి, కత్తుల లింగారావు, ఇనకొండ శామల్ రెడ్డి, పెద్ది జనార్దన్ రెడ్డి, కుక్కల రాజు, రావుల అజయ్, వేముల గణేష్, ఆరెపల్లి రమేష్, పదో వార్డు మెంబర్ ఆరెపల్లి శ్రీనివాస్, తంగళ్ళపల్లి అజయ్, తంగేళ్లపల్లి శ్రీకాంత్, ఆరేపల్లి ఆనంద్, కుక్కల తిరుపతి, ఎండి జహీర్ ఖాన్, సొనబోయిన కొమురయ్య, తంగేళ్ల పెల్లి భాస్కర్, రావుల రాజయ్య గౌడ్, కోడూరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు చమన్ పార్కు స్థలాల పరిరక్షణకు చర్యలు




**మున్సిపల్ అధికారుల క్షేత్ర స్థాయి సందర్శన**

వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి) : గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ పరిధిలోని ఉర్సు చమన్ ప్రాంతంలో పార్కుల కోసం కేటాయించిన స్థలాలు క్రమంగా కబ్జాలకు గురవుతున్నాయని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎసిపి ఏం.శ్రీనివాస్ రెడ్డి, టిపిబిఓ కే.అనిల్ కుమార్ మరియు ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ ఎం సౌజన్య లు సంయుక్తంగా అట్టి ఖాళీ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కాలనీ వాసులు మాట్లాడుతూ ఉర్సు శివారు సర్వే నంబర్ 210 లో గల మున్సిపల్ ఖాళీ స్థలాలను రంగశాయిపేటకు చెందిన కొందరు వ్యక్తులు కొనుగోలు చేసినట్లుగా పత్రాలు సృష్టించి కబ్జాకు ప్రయత్నించగా తామంతా కోర్టు ద్వారా న్యాయ పోరాటం చేయగా ఇరువర్గాల పత్రాలు పరిశీలించిన న్యాయస్థానం అట్టి స్థలాలు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందినవేనని తీర్పు వెలువరించారు. కనుక కోర్టు తీర్పు అనుసరించి ఇట్టి స్థలాలను ప్రజల అవసరార్థం పరిరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల విశ్రాంతి కోసం, పిల్లల ఆటస్థలాల కోసం ప్రభుత్వం కేటాయించిన పార్కు స్థలాలను కబ్జా చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నగరాభివృద్ధిలో భాగంగా పార్కులను సంరక్షించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. స్థానికులు అధికారుల చర్యలను స్వాగతిస్తూ, పార్కులను రక్షించాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెరుగు రాజయ్య, జక్కం దామోదర్, గుండు పూర్ణ చందర్, తోట సారయ్య, కేదల ప్రసాద్, కొంతం లక్ష్మమ్మ, రామగోని కాంతమ్మ, బక్కి లింగయ్య, అల్లం సమ్మక్క, ముత్తినేని వీరేందర్, సంపత్, రంగు సతీష్, అల్లం సురేష్, బక్కి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ నిర్వహణలో జవాన్ల పాత్ర కీలకం

- నగర మేయర్ గుండు సుధారాణి
- సమర్థవంత శానిటేషన్ నిర్వహణకు కమిషనర్ తో కలిసి సూచనలు చేసిన మేయర్
- జవాన్ లకు మానిటరింగ్ రిజిస్టర్ ల అందజేత




వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి) : నగర శానిటేషన్ నిర్వహణలో జవాన్ల పాత్ర అత్యంత కీలకమని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో హన్మకొండ పరిధికి చెందిన శానిటేషన్ జవాన్లతో నిర్వహించిన సమావేశంలో మేయర్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి పాల్గొని శానిటేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో శుభ్రతను కాపాడాలంటే జవాన్లు చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత జవాన్లదేనని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని, మల వ్యర్థాలు ఎఫ్ఎస్‌టీపీకి చేరేలా చూడాలని సూచించారు. ప్రతి డివిజన్‌కు ముగ్గురు వాలంటీర్లను నియమించి తడి, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని బలోపేతం చేస్తున్నామని, జవాన్లు వారికి పూర్తి సహకారం అందించాలని మేయర్ కోరారు. ఆస్కీ సహకారంతో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వాలంటీర్లను నియమించామని తెలిపారు. రోజువారీ డ్రైన్ల శుభ్రపరిచే పనులు, డోర్ టు డోర్ చెత్త సేకరణ, ట్రాక్టర్ల ద్వారా వ్యర్థాల రవాణా, ట్రేడ్ అండ్ యూజర్ చార్జీల వసూళ్లు, మధ్యాహ్న శానిటేషన్ గ్యాంగ్ వర్క్‌లను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు ఐఈసీ కార్యకలాపాలపై దృష్టి సారించాలని తెలిపారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ శానిటేషన్ సంబంధిత ఫిర్యాదుల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని, పండుగల సందర్భంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంలో జవాన్లు కీలక భూమిక పోషించాలని అన్నారు. బహిరంగంగా మల వ్యర్థాలు డంప్ చేస్తే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశం ముగింపులో రోజువారీ సమగ్ర శానిటేషన్ నిర్వహణ నమోదు కోసం రూపొందించిన "జవాన్ మానిటరింగ్ రిజిస్టర్"ను మేయర్ ,కమిషనర్ ఆవిష్కరించి జవాన్లకు అందజేశారు. ఈ కార్యక్రమ లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీనివాస్, నరేందర్, భాస్కర్ లతో పాటు టిఎంసి రమేష్, ఆస్కీ ప్రతినిధి రాజ్ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన డా. హరి రమాదేవి

వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీ.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, 'వీ కేర్' సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా.హరి రమాదేవి తమ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, రైతన్నల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమని, ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను దత్తత తీసుకుని పెంచాలని సూచించారు. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో కేసీఆర్ నిండు నూరేండ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు హరి రమేష్ బాబు, సభ్యులు డా.భాగ్యలక్ష్మి, ఉమ, మౌనిక, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధన, విద్యారంగ పరిరక్షణ, అభివృద్ధి కొరకు ఎస్టీయూ నిరంతర పోరాటం




**జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల వీరభద్రం**

ఏటూర్ నాగారం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి : ఏటూర్ నాగారం మండలం కేంద్రం లో స్టేట్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అడప రాజేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులు పిఆర్‌టీయూటిఎస్ సంఘంలో నుండి ఎస్‌టీయూటిఎస్ సంఘం సభ్యత్వం స్వీకరించారని మండల అధ్యక్షులు అడప రాజేందర్ తెలిపారు. నేతాజీ నగర్ పాఠశాల ఉపాధ్యాయులు రామదాసు వెంకటేష్ యూనియన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండే విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పనిచేస్తున్న, పోరాడుతున్న అన్ని ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘం (ఎస్టీయూ) స్టేట్ టీచర్స్ యూనియన్ అని అన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బలమైన ఉపాధ్యాయ కార్యకర్తల బృందం ఎస్టీయూ సంఘం సొంతం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కరించడంలో స్టేట్ టీచర్స్ యూనియన్ ముందుంటుందని అన్నారు. యువ ఉపాధ్యాయ నాయకులకు అవకాశాలు అందిస్తూనే, రాష్ట్రంలో, జిల్లాలలో మండల స్థాయిలో అత్యంత చురుకైన నాయకత్వం కలిగి, బలమైన ఉపాధ్యాయ సంఖ్య సభ్యత్వం కలిగిన సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రెటరీ . ఎస్ బి నాయుడు అసోసియేట్ అధ్యక్షులు పోతు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి గజవెల్లి విష్ణుమూర్తి, జిల్లా నాయకులు లకావత్ బాలాజీ గుమ్మల రవీందర్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



హసన్‌పర్తి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): హసన్‌పర్తి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణ శిల్పి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దశాబ్దాల వివక్ష నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి, దేశానికే స్ఫూర్తినిచ్చేలా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన నాయకుడిగా ఆయన సేవలను నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రైతు మద్దతు చర్యలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణకు గౌరవాన్ని తెచ్చాయని వక్తలు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర ప్రగతికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యుడు కొత్తకొండ సుభాష్ గౌడ్, మండల అధ్యక్షుడు బండి రజని కుమార్, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు జక్కు రమేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బండ రత్నాకర్ రెడ్డి, సీతంపేట, మడిపల్లి గ్రామ సర్పంచులు మేక రమ్య భగవాన్ రెడ్డి, బుర్ర రంజిత్ గౌడ్‌తో పాటు చాతల్ల వేణుగోపాల్, పిట్టల రాజు, అంబాల రమేష్, ప్రశాంత్ రెడ్డి, అరుణ్, సంపత్, రాజేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



పరకాల, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) జన్మదిన వేడుకలను మంగళవారం రోజు పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడిదెల దీప్తి రాకేష్ రావు, రేగురి కరుణ విజయపాల్ రెడ్డి ,దుబాసి వెంకటస్వామి,బొచ్చు శ్యామల బాబురావు, మాజీ ప్రజాప్రతి నిధులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు అభిమానులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తతో మూసుకుపోయిన పెద్ద మోరీ

**- దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు**



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17,(ప్రజాజ్యోతి) : వరంగల్ మహానగరంలోని ములుగు రోడ్డు పెద్దమ్మ గడ్డకు సమీపంగా ఉన్న వరంగల్ వైన్స్ పక్కన పెద్ద మోరీ ప్రాంతం చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూర్తిగా మూసుకుపోయి బీభత్సంగా మారింది. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త కారణంగా నీరు నిల్వవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, మోరీలో ప్లాస్టిక్ సంచులు, గృహ వ్యర్థాలు, హోటల్ చెత్త నిరంతరం పడేస్తుండటంతో మురుగు ప్రవాహం పూర్తిగా ఆగిపోయింది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి వ్యాధుల భయం నెలకొంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగా చెత్త తొలగించినా మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. పెద్ద మోరీని వెంటనే పూర్తిగా శుభ్రపరచి శాశ్వతంగా పెద్ద మురుగు కాలువను నిర్మించాలి. "ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్ద మోరీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. లేకపోతే ప్రజలు ఆందోళనకు దిగాల్సి వస్తుంది" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. పట్టణం మధ్యలోనే ఇలాంటి చెత్త మోరీ నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజారోగ్యానికి ముప్పు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# మళ్లీ కేసీఆరే రావాలనీ ప్రజలు కోరుకుంటున్నారు

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి):
చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణ జన్ముడు కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 72 వ జన్మదిన వేడుకలు మంగళవారం



మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ప్రస్తుతం రాష్ట్రంలో మళ్లీ కేసీఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం బీఆర్ఎస్ అధినేత నడుం బిగించిన రోజు ఆయనకు ఏ మద్దతూ లేదన్నారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. మళ్లీ ఆయన సీఎం కావాలనే లక్ష్యంతో వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో అందరం కలిసి పనిచేద్దామని పార్టీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నారం, వెంపటి, రావులపల్లి, కొత్తగూడెం సర్పంచులు కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తప్పట్ల ఎల్లయ్య, చింతకుంట్ల మనోజ్, మేద్దుల రమేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, తునికి సాయిలు గౌడ్,గొపగాని రమేష్ గౌడ్,గౌడ్ చర్ల సత్యనారాయణ, గోపగాని శ్రీనివాస్,మల్యాల రాములు, గుడిపాటి వీరయ్య, మల్లెపాక రాములు, కొండగడుపుల నాగయ్య, విరోజి, ఆంగోతు రవి, గద్దం సోమేశ్, పుణ్య నాయక్, విజయ్, రచ్చ నవీన్ బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ కేసీఆరే రావాలని ప్రజల ఆకాంక్ష

## వెల్మజాలలో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

గుండాల, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాల పణంగా పెట్టి పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కల్వకుంట చంద్రశేఖర రావు (కేసీఆర్) అని వెల్మజాల గ్రామ సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్



72వ జన్మదిన వేడుకలను మంగళవారం వెల్మజాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేసీఆర్ జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జన్మదిన వేడుకలు కొనసాగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కురిమిళ్ళ కవిత శ్రీను మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎటువంటి రాజకీయ, ఆర్థిక, మీడియా మద్దతు లేకపోయినా ధైర్యంగా ముందడుగు వేసి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా అవతరించాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన పనులపై డి.ఈ లింగారెడ్డి తనిఖీ వేగవంతం చేయాలని ఆదేశం

కొండమల్లేపల్లి మండలం, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని కొర్ర తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు గురువారం ప్రత్యక్షంగా





పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ డి.ఈ లింగారెడ్డి, ఏ.ఈ ఇందిరాలాల్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి జరుగుతున్న పనుల నాణ్యతను, పురోగతిని పరిశీలించారు.గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆదేశానుసారం గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు భవనం నిర్మాణం వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచనలు ఇచ్చారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులు పునరుద్ఘాటించారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని మౌలిక సదుపాయాలతో భవనాన్ని సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొర్ర తండా సర్పంచ్ కొర్ర బుజ్జి లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాం నాయక్, ప్రస్తుత ఉప సర్పంచ్ కొర్ర నాగరాజు నాయక్, వార్డు సభ్యులు కేతావత్ పద్మా వశ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి లక్ష్యసాధనతో ముందుకు వెళ్ళాలి

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## సోషల్ మీడియా ద్వారా వచ్చే సమాచారం నమ్మవద్దు

ఆలేరు ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి:
చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆలేరు సిఐ యాలాద్రి అన్నారు.
మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని పద్మావతి గార్డెన్ లో వెంకట రమణ జూనియర్ కాలేజి ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం జరిగింది. కాలేజి ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమనికి అతిథులు సీఐ యాలాద్రి, సీనియర్ జర్నలిస్టు తిరునగరి శ్రీనివాస్, విశ్రాంత మండల విద్యాధికారి పటేల్ సుధాకర్ రెడ్డి, కళాశాల చైర్మన్ కటకం నందం లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సీఐ యాలాద్రి మాట్లాడుతూ యువత అందరికీ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. రోడ్లపై









వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు తీసుకోవాలి. తిరునగరి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలో మంచి మార్కులు రావాలని కోరారు. ధైర్యంగా ముందుకు వెళతామని గురువులకు భరోసా ఇవ్వాలని, సంకల్పంతో పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. మాజీ మండల విద్యాధికారి పటేల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి అంటే నియమ నిబంధనలు పాటించాలి. చదువు సంస్కారం అనేది అందరికీ ఉండాలి. వి ఆర్ కాలెజి అంటేనే ఆలేరు లో రాష్ట్ర స్థాయిలో ఫలితాలు తెస్తుంది. నేటి తరంలో స్కాలర్షిప్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ కాలెజి ను ముందుకు వెళ్ళడం గర్వించదగిన విషయం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి బయటకి వెళ్లకుండా ఆలేరు పరిసర ప్రాంతాల వారికి ఉత్తమ ఫలితాలు సాధించాలని కాలేజీని స్థాపించడం అభినందనీయం. డబ్బుంటేనే రాజకీయం అనే తీరు మార్చాలని సూచించారు. కాలేజి చైర్మన్ నందం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలి. గత సంవత్సరం లో ఫలితాలు సాధించిన విద్యార్థులకు అతిథులచే శీల్డు అందించారు. అతిథులను కాలెజి ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప్పలి రాజు, పరుషరాములు, మానస, మధుసూదన్, వీరాచారి, కమలాకర్, సునంద, కృష్ణ కుమార్, ఉపాచారి, రమేష్, ఇందిర, లావణ్య, సుభాష్, సుభాష్, నమేర జాస్మిన్, పటేల్ వంశి రెడ్డి, సింధు, నర్మదా, భార్గవి, మాధవి , తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

మోత్కూర్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ



జాతిపిత, తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.
కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ అధ్యక్షత వహించగా, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను పాల్గొన్నారు. కౌన్సిలర్లు కొండ శోభ సోంమల్లు, సుల్తాన్ స్వామి, నల్ల మధు, మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, మునిసిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, రాంపాక నాగయ్య, బత్తిని తిరుమలేష్, కడమంచి వస్తది, చేతరాసి వెంకన్న, అన్నందాసు విద్యాసాగర్, బోడ శ్రీను, తాటి లక్ష్మణ్, సుధగాని వెంకన్న, నల్ల ప్రభాకర్, డివిఎంసి సభ్యులు దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్, దబ్బేటి శైలజ, మల్లం అనిత, బశిపాక గణేష్, కూరెళ్ల పరమేశ్, పురుగుల మల్లయ్య, సామ పద్మారెడ్డి తదితరులు హాజరయ్యారు. జిల్లా యువజన నాయకులు మొరిగాల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ పొన్నెబోయిన మచ్చగిరి, దాసరి నవీన్, మండల యూత్ అధ్యక్షులు గనగని రాజేష్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్, సీనియర్ నాయకులు మొరిగాల వెంకన్న, కోక బిక్షం, దండ్ల కళ్యాణ్, కల్వల శోభన్, కూరెళ్ల రమేష్, చుక్క అశోక్, దాసరి నరేష్, పైళ్ల బుచ్చయ్య, వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ఆయన ఆశయ సాధన కోసం కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేఎంపి హెల్పింగ్ హాండ్స్

## భవిష్యత్తులో ఆడపిల్లల చదువుకు సహకరిస్తాం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):
కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుట్ల గ్రామపంచాయతీ పరిధిలో గల డి.ఎం కుంటకు చెందిన అందుగుల వెంకటయ్య ఇటీవల హార్ట్ ఎటాక్ తో మృతి చెందాడు. అతనికి భార్య ఒక బాబు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వీరిది పేద కుటుంబం కావడంతో సమాచారం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ వారి కోసం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు



మిత్రుల సహకారంతో ఒక లక్ష రూపాయలు సేకరించారు. ఈ డబ్బులను వెంకటేష్ భార్య సౌజన్య పేరుమీద ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. అదనంగా మరో 10 వేల రూపాయలను 50 కేజీల బియ్యం అందించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ అందుగుల వెంకటయ్య మరణంతో పెద్దదిక్కును కోల్పోయిన సౌజన్య మరియు పిల్లలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. గ్రామస్తులు కూడా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న పేదవారికి తమ వంతుగా సహకారం అందిస్తే బాగుంటుందన్నారు. వెంకటయ్య కుటుంబానికి మా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ తరపున సహకరించి అడిగిందే తడవుగా తమ శక్తి కొలది ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, సైదులు, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, లతీఫ్,గ్యార యాదగిరి, భూతరాజు అంజన్, రఫీ,అందుగుల వెంకటయ్య, అందుగుల ముత్యాలు, గ్యార సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

## కళాశాల ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారామ్

ఆలేరు ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి:
పిల్లలు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజారాం అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ జాతీయ సేవా పథకంలో భాగంగా మొదటి



రోజు సారాజి పేటలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాల్ ఇంటర్స్ సెల్ఫ్ డెసిషన్ లీడర్షిప్ క్వాలిటీస్ సోషల్ అవేర్నెస్ పెంపొందించుకొని ఈ దేశం నాకేమిచ్చింది అని కాకుండా ఈ దేశం కోసం మనం ఏం సేవ చేసాం అని ఆలోచన సామాజిక స్పృహ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ ముత్యాలు, ఉప సర్పంచ్ శ్రీధర్, డైరీ సైన్స్ అనిత ,ప్రైమర్ స్కూల్ హెచ్ఎం లక్ష్మి కుమారి ,భాస్కర చారి ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):
బైపాస్ రోడ్డు లోని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ,కార్యాలయం లో తెలంగాణ జాతిపిత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల





చంద్రశేఖర్ రావు,72 వ,జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి మరియు భువనగిరి మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజక వర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి,తొమ్మిదిన్న రేండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన గౌరవ కేసీఆర్ గారు దీర్ఘాయుష్షుతో, ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణా ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకున్నారు.ఈ జన్మదిన వేడుకల్లో పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్,చీమల రాజు,నాకోటి నగేష్,ఏలే భువనేశ్వరి శివ,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):
హుజూర్ నగర్ మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్



దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం 20 వార్డులో మున్సిపల్ ఇంజనీర్ వినోద్ కుమార్,వాటర్ సప్లయ్ సిబ్బందితో కలిసి వార్డులోని వీధులలో పర్యటించి వార్డు ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సాధ్యమైనంత త్వరగా నీటి సమస్య,డ్రైనేజీ సమస్య,వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా మున్సిపాలిటిలోని అన్ని వార్డులలోని సమస్యలను సాధ్యమైనంత త్వరగా తెలుసుకుని పరిష్కారానికి ప్రణాళిలను సిద్ధం చేయాలన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు పండ్ల హుస్సేన్, దొంతగాని జగన్,గండు అర్జున్,గుడెల్లె అంజి,గుడెల్లె రాంబాబు,మధుబాబు,బత్తిని కృష్ణ,కార్తీక్,గురుమూర్తి,మున్సిపల్ సిబ్బంది లతీఫ్,రషీద్,వేణు తదితరులు ఉన్నారు.

# దప్పు కళాకారుల కోలాహలం

ఆలేరు ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట



గ్రామానికి చెందిన దప్పు కళాకారులు సుమారు 50 మంది వేముల వాడలో ప్రోగ్రాం చేశారు. ఇటీవల జరిగిన మహాశివరాత్రి సందర్భంగా వస్తాది బిస్మిల్లా ఖాన్ గ్రహీత అంగడి భాస్కర్ ఐదు సంవత్సరాల నుండి ఆహ్వానించినందుకు వారికి గ్రామ దప్పు కళాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. మారుమూల గ్రామం నుండి పట్టణ నుండి దేవస్థానాలకు ప్రోగ్రాం చేసేంత ఎదిగిన వారికి ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంతి దిలీప్, జేరిపోతుల గణేష్, గద్దం బాబు, ఆడెపు పాండు, కంథీ విక్రమ్, ఆంజనేయులు, రమేష్ ,రవి ,సందీప్, నిఖిల్ ,పనిధర్, చంద్రశేఖర్ ,సంపత్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

ఆలేరు ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మొగుల గాని నరసయ్య ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవునికి



నైవేద్యం పెట్టి పూజలు నిర్వహించారు. అభిషేకం చేశారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి దంపతులు, కొండల్ రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ సత్త రాజయ్య, మాజీ వార్డ్ మెంబర్ నరేందర్, సారయ్య, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

### మెండోరా మండల వార్డ్
## సభ్యులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభం




**మెండోరా: ఫిబ్రవరి/17 (ప్రజా జ్యోతి)** మెండోరా మండలంలోని రైతు వేదిక లో వార్డ్ సభ్యుల కోసం ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమం ఫిబ్రవరి 17 నుండి ఫిబ్రవరి 21 శనివారం వరకు కొనసాగనుంది. గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల అమలులో వార్డు సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మెండోరా మండల ఎంపీడీవో లక్ష్మణ్ సూచించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామసభలను సక్రమంగా నిర్వహించడం, ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించడం వార్డు సభ్యుల ప్రధాన బాధ్యతలని, గ్రామాభివృద్ధి పనుల్లో సమన్వయం, నిధుల సరైన వినియోగం, ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగ విధానం, పంచాయతీ ఆదాయం-వ్యయాల నిర్వహణ, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామసభలో చర్చించాల్సిన అంశాలు, తీర్మానాల నమోదు, రికార్డు నిర్వహణ విధానాలపై కూడా వివరించారు. గ్రామాల అభివృద్ధిలో వార్డ్ సభ్యుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు చేరువగా ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మండలంలోని గ్రామాల నుండి వచ్చిన వార్డు సభ్యులు శిక్షణలో ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను అధికారులతో చర్చించారు. గ్రామాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ భరత్ చంద్ర, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ పాలన అధికారులు, మండలంలోని అన్ని గ్రామాల వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో దొంగల బీభత్సం

- తాళం వేసిన ఇంట్లో 30,000 చోరీ
- స్టడీ సర్టిఫికెట్ల కాల్చివేత
- దుండగులు ఎవరనే కోణంలో పోలీసుల అన్వేషణ




**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 17** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇంటిలో తాళం పగలగొట్టి చోరీ చేశారు. బాధితురాలు కమ్మరి సత్తవ్వ ఇంటిలో లేని సమయంలో ఇంట్లో ఉన్న బీరువాను పగుల కొట్టి అందులో ఉన్న 30 వేల రూపాయలతో పాటు చదువుకున్న స్టడీ సర్టిఫికెట్లను సైతం దొంగిలించి కాల్చివేశారు. దీంతో విషయం తెలుసుకున్న బాధితురాలు ఆందోళనకు గురయ్యారు. తెల్లారి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న 30,000 రూపాయలు దొంగిలించి అలాగే తన కొడుకు చదువుకున్న సర్టిఫికెట్లను తీసుకెళ్లి ఫైల్ తో సహా స్టడీ సర్టిఫికెట్లు కాల్చి బూడిది చేశారని ఆమె కన్నీరు చెందారు. తన కొడుకు గల్ఫ్ దేశంలో ఉండి అంతో ఇంతో తనకు ఆసరాగా ఖర్చుల నిమిత్తం డబ్బులు పంపుతుండేవాడని ఆ డబ్బులే బీరువాలో దాచుకున్నానని తెలిపారు. దుండగులు ఎవరైనా పట్టుకొని తమ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు. తన కొడుకు చదువుకున్న సర్టిఫికెట్లు ధ్వంసం చేసి ,కాల్చివేసిన దగ్గర దుండగులు తాగిన చీప్ లిక్కర్ బాటిళ్లు వివిధ సామాగ్రి అక్కడ ఉండడం విశేషం

### మండల కేంద్రంలో ఘనంగా
## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మెండోరా: ఫిబ్రవరి/17 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర అమూల్యమని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన దూరదృష్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవ చేయాలని కోరుకుంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, యువజన విభాగ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా

- ఐక్యతతో ముందుకు సాగాలి

**మెండోరా : ఫిబ్రవరి /17 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు విశేష ప్రతిభ కనబరిచి తమ రాజకీయ సత్తాను చాటారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి తెలిపారు. గతంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంలో ప్రభుత్వం బీసీలకు అధికారికంగా 17.33 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా 52 శాతం స్థానాల్లో బీసీ అభ్యర్థులు విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల్లో 61 శాతం బీసీలు గెలుపొందడం విశేషమని, ఇది గ్రామీణ ప్రాంతం గానీ పట్టణ కేంద్రం గానీ బీసీల్లో చైతన్యం పెరిగిందనే దానికి నిదర్శనమని తెలిపారు. బీసీల రాజకీయ ప్రాధాన్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కోర్టులో కేసు వేసిన బట్టెంగారి మాధవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా పోటీ చేసి సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేసినప్పటికీ పరాజయం పాలయ్యారని ఆయన విమర్శించారు. ఇది ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం జనాభా కలిగిన బీసీలు తమ హక్కుల కోసం ప్రభుత్వంతో శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తున్నారని, "మేమెంతో -- మాకు అంత" అనే నినాదంతో ఐక్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. తక్కువ శాతం జనాభా కలిగిన వర్గాలు బీసీల హక్కులను అడ్డుకోవద్దని సూచించారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యత కొనసాగించి బీసీలు మరింత ఘనవిజయం సాధించాలని దాసరి మూర్తి పిలుపునిచ్చారు.




## తిమ్మాపూర్‌లో జాతీయ సేవా పథకం శిబిరం



**మోర్తాడ్ ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి)** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకము ప్రత్యేక శీతాకాల శిబిరమును స్థానిక సర్పంచ్ ఉప్పల నరేష్ మంగళవారం ప్రారంభించారు మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి పెద్దన్న విద్యార్థులు క్రమశిక్షణతో కార్యక్రమాలను నిర్వర్తించాలని ప్రిన్సిపాల్ ఉద్బోధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రత్యేక శీతాకాల శిబిరానికి గ్రామాన్నిమోడల్ విలేజ్గా ఎంచుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేమందరము భాగస్వాములమై అన్ని విధాల సహకరిస్తామని సర్పంచ్ అన్నారు క్లీన్ అండ్ గ్రీన్ హెల్త్ క్యాంప్ ప్లాస్టిక్ ఎరిడికేషన్, ప్లాంటేషన్ వంటి కార్యక్రమాలునిర్వహించబోతున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో మూఢనమ్మకాల పట్ల డ్రగ్స్ వినియోగం పట్ల అవగాహన కల్పించనున్నారని వైస్ ప్రిన్సిపాల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మర్రిపల్లి భూపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుపాకుల సదానంద్ గౌడ్ పంచాయతీ సెక్రెటరీ మహిపాల్ వార్డ్ మెంబర్స్ శ్రీమతి తుపాకుల దీప లక్ష్మి గూపని సత్య గంగు చాట్ల సరిత మేదరి లక్ష్మి ఎండి అజార్ అధ్యాపకులు ప్రజలు పాల్గొన్నారు.

### మోర్తాడ్‌లో జిల్లా స్థాయి సీఎం కప్
## బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



**మోర్తాడ్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** నిజాంబాద్ జిల్లా స్థాయి సీఎం కప్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మోర్తాడ్ మార్కెట్ గ్రౌండ్ లో మంగళారం స్థానిక గ్రామ సర్పంచ్ భోగ ఆనంద్ ఎంపీడీవో తిరుమల జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షులు గడ్డం శ్రావణ్ రెడ్డి మండల విద్యాధికారి సమ్మిరెడ్డి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఆనంద్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం అధ్యక్షులు గడ్డం శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామంలో నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారును అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి సీఎం కప్ క్రీడా పోటీలను ఉపయోగపడతాయని కోరారు. గ్రామపంచాయ సంఘ అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జిల్లాకు జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులకు కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్యామ్ మోర్తాడ్ గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బాల్ బ్యాట్మెంటన్ కోశాధికారి రాజేశ్వర్ ఉపాధ్యక్షులు రాజేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్ సంఘ సభ్యులు భాగ్యశ్రీ, భారతి గీత లత ప్రమీల సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తీక్ సాయి శివ, శివ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో అగ్ని నియంత్రణ

- పులి సంచారం పై అవగాహన





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 17 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని పందిమడుగు, తాటిపల్లి గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో ఫైర్ అవేర్‌నెస్‌తో పాటు టైగర్ మూమెంట్‌పై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిరికొండ రేంజ్ అధికారి కే. నర్సింగరావు గ్రామస్తులకు వివరణ ఇచ్చారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో చిన్నపాటి నిర్లక్ష్యంతోనే అడవులు అగ్నికి ఆహుతి కావచ్చని ఆయన హెచ్చరించారు. పొలాల్లో ఎండిన గడ్డి, చెత్తకు నిప్పు పెట్టడం, అడవిలో బీడీలు, సిగరెట్ ముక్కలు వేయడం వంటి చర్యలు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. అడవి అగ్నిప్రమాదాలు జరిగితే విలువైన వన్యప్రాణులు, వృక్ష సంపద నష్టపోతాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా మంటలు గమనించిన వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ఇదే సందర్భంగా సమీపంలోని సిరిసిల్ల రేంజ్ పరిధిలో పులి సంచరిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. పశువులను అడవి అంచుల్లో ఒంటరిగా మేపకూడదని, రాత్రి వేళల్లో అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. పులి సంచారం గమనించినా, అడవి జంతువులు కనిపించినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామస్తులు గుంపులుగా కదలాలని, అటవీప్రాంతాల్లో అనవసరంగా తిరగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ఎస్. గంగారం, పందిమడుగు సెక్షన్ అధికారి కృష్ణ, అటవీశాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పిలుపునిచ్చారు.

### మేమే విద్యాశాఖ అధికారి అంటున్న శ్రీ వెంకట సాయి
## హై స్కూల్ అభి ఇంటర్నేషనల్ మావురం శ్రీకాంత్



**బాన్సువాడ ఆర్ సి/నసురుల్లాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం నాయకులు మావురం శ్రీకాంత్ కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల పరిధిలోగల అన్ని ప్రైవేటు పాఠశాలలు 2026- రెండవ నెల 14వ తారీకు రెండవ శనివారం ప్రభుత్వ సెలవు దినాన్ని గుర్తించినప్పటికీ శ్రీ వెంకట సాయి హై స్కూల్ (అభి ఇంటర్నేషనల్) రెండవ శనివారం రోజున ప్రభుత్వ సెలవు దినాన్ని పక్కనపెట్టి తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడపడంతో విద్యార్థులకు పరిభారం ఎక్కువ అవుతుందని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విద్యార్థి సంఘ నాయకులు మావురం శ్రీకాంత్ స్కూల్ ప్రిన్సిపల్ సునీల్ ను శనివారం రోజున వివరణ అడగగా మేము ఎంఈఓ కు చెప్పడం జరిగిందని అన్నారు. ఇదే విషయాన్ని మంగళవారం రోజున మండల విద్యాశాఖ అధికారి చందర్ ని అడగగా మాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని స్కూల్ యాజమాన్యంతో మేము మాట్లాడి మీకు స్పష్టమైన వివరణ ఇస్తామని అన్నారని విద్యార్థి సంఘ నాయకులు మావురం శ్రీకాంత్ ప్రజాజ్యోతి దిన పత్రికతో తెలిపారు. ఈ విధంగా విద్యార్థులకు పని భారం ఎక్కువగా ఉండడం వల్ల వాళ్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రైవేటు పాఠశాలలు సమయపాలన పాటించాలని స్టూడెంట్ యూనియన్ లీడర్స్ మావురం శ్రీకాంత్ హెచ్చరించారు. దీనిపై పై అధికారులు విచారణ చేపట్టాలన్నారు లేదంటే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థి సంఘం నాయకులు అవసరమైతే అభి ఇంటర్నేషనల్ హై స్కూల్ పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నప్పటికీ దానిని పూర్తిగా పర్మిషన్ రద్దు చేయిస్తామని తెలిపారు.

### మహిళ సమైక్య కార్యాలయంలో
## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు




**ధర్పల్లి:ఫిబ్రవరి/17(ప్రజాజ్యోతి)** ధర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం మొదటి విడత 12 గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ నిర్వహించారు వారికి 5 రోజులపాటు పరిపాలన వ్యవహారాలు వాళ్ళ విధులు నీధులపై శిక్షణ ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎంపీవో రాజేష్ ఆధ్వర్యంలో 500 పార్టీ జరగనున్నట్లు తెలిపారు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు వార్డు సభ్యులకు అందజేస్తా రా రాజేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి ఎంపీలు రాజేష్ ట్రైనింగ్ వాట్సాప్ లో అందరూ పాల్గొన్నారు.

## సాంబపూర్‌లో ఉచిత కంటి శిబిరం




**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** బీర్కూరు మండలం సాంబ పూర్ గ్రామములో లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ మాట్లాడుతూ సాంబాపూర్ గ్రామస్తులకు డాక్టర్ సతీష్ కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు. కంటి ఆపరేషన్ ఉన్నవారికి 12 మందికి బోధన్ లయన్స్ క్లబ్ బోధన్ కు రిఫర్ చేశారు. ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబపుల్ గ్రామస్తులు రవికుమార్, బంగారు రవి,హనుమాడ్లు, హీర్, బిక్యనాయక్, భూమరెడ్డి, మారుతి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతలే రమేష్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### కళాశాల ద్వితీయ
## విద్యార్థులకు వీడుకోలు




**బాన్సువాడ ఆర్ సి బీర్కూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగే ధర్మతేజ, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పద్మ, అధ్యాపకులు చంద్రశేఖర్ సత్తన్న రంజిత్, కాంగ్రెస్ నాయకులు బస్వరాజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉచిత కంటి పరీక్షలు: సీతాలే రమేష్



**బాన్సువాడ ఆర్ సి బీరర్కూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** బిరర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం జరిగే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయి ఇందులో భాగంగా కంటి పరీక్షలు 28 మందికి చేయడం జరిగింది, వీరిలో వెూతి బిందు గుర్తించిన 5 గురినీ అపరేషన్ కొరకు బోధన్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు సతీష్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రవేుష్ ,సీనియర్ లయన్స్ కిషోర్ దాస్ ,హన్మంతు రావ్ పటేల్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తపస్ జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి

– జిల్లా కార్యదర్శిగా భాగ్య – మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా శోభారాణీ





కొల్చారం ప్రజాజ్యోతి తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో జరిగిన తపస్ మెదక్ జిల్లా కార్యవర్గంలో కొల్చారం మండలం లో పనిచేస్తున్న ముగ్గురికి చోటు దక్కింది. తపస్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో పనిచేస్తున్న రేవ శ్రీధర్ రెడ్డి నియమితులుకాగా ,తపస్ జిల్లా కార్యదర్శిగా యుపిఎస్ అప్పాజీపల్లి లో పనిచేస్తున్న ఎస్ భాగ్య మరియు తపస్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో పనిచేస్తున్న ఏ శోభారాణి లు నియమితుల య్యారని జిల్లా అధ్యక్ష జిడ్డి ఎల్లం ప్రధాన కార్యదర్శి జాలా సిద్ధు తెలియజేశారు.

# జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా మహ్మద్ యూసుఫ్

– మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కొత్త కప్పు శిరీష రెడ్డి



జహీరాబాద్, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ జహీరాబాద్ పట్టణలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా పార్లమెంట్ సభ్యుడు సురేష్ షట్కార్ 20 మంది కౌన్సిలర్ తో నిర్ణీత సమయానికి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం జహీరాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాణిక్ రావు తో పాటు 19 మంది టిఆర్ఎస్ బిజెపి కౌన్సిలర్ చేరుకున్నారు. కోరం సభ్యులు హాజరైన అనంతరం ప్రత్యేక అధికారి చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియ ను చేపట్టారు. ఎంపికైన చైర్మన్ మహమ్మద్ యూసుఫ్ ను వైస్ చైర్మన్ కొత్త కాపు శిరీష రెడ్డి ని అభినందించారు. అనంతరం వారు పదవి బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. మహమ్మద్ యూసుఫ్ 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా 679ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా వైస్ చైర్మన్ 16 వార్డు స్వాతంత్ర అభ్యర్థురాలుగా కొత్త కాపు శిరీష రెడ్డి గెలుపొందారు. జహీరాబాద్ పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే దేయంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా వాడు కౌన్సిలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాందాపూర్ గ్రామన్ని సందర్శించిన ట్రైని గ్రూప్ 1 అధికారులు




కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 17: ఇటీవలే ఎన్నికై శిక్షణ పొందుతున్న ట్రైని గ్రూప్ 1 అధికారులు మంగళవారం వై మాందాపూర్ గ్రామన్ని సందర్శించారు.వీరిని సర్పంచ్ సాధారంగా ఆహ్వానించగా ట్రేనింగ్ గ్రూప్ 1 ఆఫీసర్లు దివ్య కమర్షియల్ టాక్స్ సూపరిండెంట్, మురళి డిప్యూటీ కలెక్టర్, రిషిప్ తివారి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్, రవితేజ డిప్యూటీ కలెక్టర్, శాంతి ప్రియ మున్సిపల్ కమిషనర్, సంపత్ రెడ్డి డివిజనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆరుగురు గ్రామంలో మౌలిక వసతులు మరియు డెవలప్‌మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వాటి అమలు తీరును అడుగగా ఎంపీడీఓ, సర్పంచ్ లు వివరించారు . వారికి సాదర స్వాగతం పలికిన సర్పంచ్ పేరొళ్ల విమలమ్మ రెడ్డి,ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా, ఏపీఎం కృష్ణ వేణి, ఉప సర్పంచ్ కలాలి రాజగౌడ్ , పంచాయతీ సెక్రటరీ మరియు వార్డ్ మెంబర్స్, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్రూప్ వన్ అధికారుల సందర్శన

– ప్రజలతో నేరుగా ఇంటరాక్షన్




చిన్నకోదూరు, ఫిబ్రవరి17, (ప్రజా జ్యోతి) మండల పరిధి చర్ల అంకిరెడ్డి పల్లి గ్రామంలో గ్రూప్ వన్ అధికారులు ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరు,సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గ్రామంలోని పలు వాడలను తిరిగి పరిశీలిస్తూ, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు సేకరించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు, సూచనలును తీసుకున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవడం ట్రైనింగ్‌లో కీలక భాగమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ అధికారులు జెస్సీ పాల్ సురారపు,బోయ ఉజ్వల,బానోతు నరేందర్,సాత్విక్ నాయక్,నిఖిల, నికిత రెడ్డి, ప్రణయ్ సాయి మాట్లాడారు.వారి వెంట సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ నాగరాజు, తహాశీల్దార్ సలీం, ఎంపీడీవో జనార్ధన్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ బ్రహ్మం, వెటర్నరీ వైద్యాధికారి మంజుల, వ్యవసాయ శాఖ మండల అధికారి జయంత్ కుమార్ లతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులున్నారు.

# గ్రామ పాలనపై లోతైన అధ్యయనం చేయాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్దిపేట , ఫిబ్రవరి 17 , (ప్రజా జ్యోతి ): గ్రామ పాలనపై లోతైన అధ్యయనం చేయాలని జిల్లా గ్రామాల పర్యటనలో భాగంగా వచ్చిన గ్రూప్ వన్ మొదటి బ్యాచ్ అధికారులకు జిల్లా కలెక్టర్ కే. హైమావతి మార్గనిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ పాలన వ్యవస్థ, ప్రభుత్వ అభివృద్ధి--సంక్షేమ పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు.కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధికారులు వివిధ శాఖల సేవలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ పనితీరు, త్రాగునీరు సరఫరా, పరిశుభ్రత, పచ్చదనం, మహిళా సంఘాల ప్రోత్సాహం, అంగన్వాడీలు, విద్యా--వైద్య సేవలు, ఉపాధి హామీ పథకం, రహదారులు, వ్యవసాయ అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామీణ పరిపాలన విధానం, గ్రామ పంచాయతీల ఆదాయం--వ్యయం, రికార్డుల నిర్వహణను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. మల్లన్నసాగర్ వద్ద ఉన్న భారీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సందర్శించి త్రాగునీటి సరఫరా వ్యవస్థను అధ్యయనం చేయాలని తెలిపారు.అనంతరం 37 మంది గ్రూప్ వన్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్

- మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్
- యువతఅధ్యక్షులు సంతోష్ రావు
- నాయకులు సంతోష్
- గులాబీ దళపతికి ఘనంగా జన్మదిన వేడుకలు
- కొల్చారంలో కేక్ కటింగ్ పండ్లు పంపిణి





కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 17: తెలంగాణ స్వప్నాన్ని రాష్ట్రంగా మలిచిన నాయకుడు, పోరాటం నుంచి పాలన వరకు సంకల్పాన్ని శాసనంగా నిలబెట్టిన మహాసాధకుడు... గులాబీ దళపతి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కొల్చారం మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌరిశంకర్ గుప్త, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ లు అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం వద్ద కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖాన, కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయంలో పండ్లు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారన్నా రు.అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఎదగాలని ఆకాంక్షించారు. దేశ ప్రజలందరికీ కేసీఆర్ సంక్షేమం సేవలు కావాలని అన్నారు, ప్రజల దీవెనలతో కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు స్వామి, ఆంజనేయులు, మోత్కు మల్లేశం, మహేష్, విజయ్,పెంటయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరంట్ రాజాగౌడ్, పూలెబోయిన మల్లేశం, రమణ, గోదావరి,సందీప్, బాగారెడ్డి, ధనరాజ్, గౌరీ శంకర్, కాశీనాథ్, సోమా నర్సిములు, సిద్ధు, సురేష్ గౌడ్, మురళి, శ్రీకాంత్, భాగయ్య,శంకర్, భాస్కర్, గ్యాస్ కృష్ణ, ఆర్కేల నాగయ్య, ఆశన్నగారి కిష్టయ్య,కోరంపల్లి గోపి,దుర్గ ప్రసాద్ గౌడ్, ఆశమ్మొళ్ల సత్తెనారి, పంతులు శీను, షౌకత్, పాంఢ్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : అభివృద్ధి అంటే కేసీఆర్ తెలంగాణ అంటే కేసీఆర్ అనే దిశగా ఆలోచిస్తున్న రాష్ట్ర ప్రజల ఆకాంక్ష భగవంతుడు త్వరలో నెరవేర్చాలని మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలతో కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు 5 వార్డు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు, అనంతరం క్యాంప్ కార్యాలయం వద్ద సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. మెదక్ ఆసుపత్రి లో రోగులకు, ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు.నాడు అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మాజీ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తు లో తిరుగులేని నేతగా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ కేసీఆర్ సంక్షేమం సేవలు కావాలని అన్నారు, ప్రజల దీవెనలతో కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు.మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, సురేందర్ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ జుబేర్ అహ్మద్,బట్టి ఉదయ్, సోహెల్, దీపక్, లలిత, రాజవ్వ, గంగమని,మాజీ కౌన్సిలర్లు గాయత్రి, జయరాజ్,ఆర్కే శ్రీనివాస్, చంద్రకళ,మాజీ కో ఆప్షన్ సయ్యద్ ఉమర్,మెదక్ రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి,సలాం, చాంద్, సాంబశివరావు,పాపయ్య, నవీన్,బాలయ్య,మహేష్, మోహన్, సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో 'చెత్త' పాలన

# పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం!




నర్సాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) నర్సాపూర్ పట్టణ కేంద్రంలో పారిశుద్ధ్యం పూర్తిగా పడకేసింది. మున్సిపల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ లోపించడంతో రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోయి దర్శనమిస్తోంది. నిత్యం శుభ్రం చేయాల్సిన పారిశుద్ధ్య కార్మికులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో పట్టణ వాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ దుస్థితిపై పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా, స్థానికులు మొరపెట్టుకున్నా అధికారుల్లో ఏమాత్రం స్పందన లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా నర్సాపూర్ నుంచి మెదక్ వెళ్లే మార్గంలో, మినీ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఎదుటే పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. జాతీయ రహదారి 765–డి పై ఉన్న ఈ ప్రధాన కూడలిలో నిత్యం చెత్త పేరుకుపోతోంది. బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు దుర్వాసనతో అల్లాడిపోతున్నారు. అక్కడే ఆటో స్టాండ్ ఉండటంతో డ్రైవర్లు, ప్రయాణికులు గంటల తరబడి ఆ కంపులోనే గడపాల్సి వస్తోంది.


**పర్యవేక్షణ ఏది?**

మంగళవారం పట్టణంలో పర్యవేక్షణ కరువై ఎక్కడికక్కడే చెత్త కుప్పలు దర్శనమిచ్చాయి. పట్టణ నడిబొడ్డున, ప్రధాన రహదారిపైనే ఇంత దారుణంగా చెత్త పేరుకుపోతున్నా మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ఆ ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి





సిద్దిపేట, ఫిబ్రవరి 17 , (ప్రజాజ్యోతి) : జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆమె సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు.ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 20,041 మంది విద్యార్థులు 42 కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం 9,946 మంది, రెండవ సంవత్సరం 10,095 మంది ఉన్నారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రతి శాఖ తన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.రూరల్ ప్రాంతాల విద్యార్థుల కోసం ఉదయం 7 గంటల నుంచే ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం, తగిన వెలుతురు, ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సూచించారు.ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఏఎన్ఎంను నియమించాలని వైద్య శాఖకు, ఇన్విజిలేటర్ల కొరత లేకుండా ఉపాధ్యాయులను కేటాయించాలని డీఈఓకు ఆదేశించారు. భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేసి, ప్రశ్నాపత్రాల రవాణాకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని, 163 బీఎన్ఎస్ చట్టాన్ని అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అధికారుల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, తెలంగాణ మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ మరియు తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ పరిధిలోని 5వ, 6వ, 7వ, 8వ, 9వ తరగతుల్లో ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష 22-02-2026 తేదీన ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. జిల్లాలో మొత్తం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటిలో 9 తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలు, 6 మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ పాఠశాలలు, 4 గిరిజన సంక్షేమ పాఠశాలలు, 2 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సుమారు 8,000 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడ్డాయి. అభ్యర్థులు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని, పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం హాల్‌టికెట్‌లో పొందుపరచిన ప్రిన్సిపాల్ టి. ధాయన్ రెడ్డి ఫోన్ నెంబర్ 9704550225 ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వికారాబాద్ జిల్లాలో స్వాధీనం చేసిన పీడీఎస్ బియ్యానికి బహిరంగ వేలం

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లాలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వారిపై 6ఏ కేసులు నమోదు చేసి భారీ మొత్తంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తెలిపారు. స్వాధీనం చేసిన బియ్యాన్ని జిల్లాలోని వివిధ మండల స్టాక్ పాయింట్లలో నిల్వ ఉంచారు. మండల స్టాక్ పాయింట్ వికారాబాద్‌లో 68.05 క్వింటాళ్లు, పరిగిలో 86.50 క్వింటాళ్లు, తాండూరులో 261.20 క్వింటాళ్లు, కొడంగల్‌లో 167.15 క్వింటాళ్లు కలిపి మొత్తం 582.90 క్వింటాళ్ల బియ్యాన్ని బహిరంగ వేలం వేయాలని నిర్ణయించారు. ఈ బహిరంగ వేలం ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వేలంలో పాల్గొనే బిడ్డర్లు డి సి ఎస్ ఓ వికారాబాద్ పేరుతో రూ.1,00,000 ఈఎండీ చెల్లించి రసీదు పొందాలి. వేలం ప్రక్రియ అనంతరం ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని అధికారులు వెల్లడించారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడు, పెన్నులను పంపిణీ

**కార్యక్రమానికి హాజరైన స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : నియోజకవర్గంలోని 281 డివిజన్ రంగారెడ్డి నగర (గాంధీనగర్) లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు శాకీర్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో పాటు విద్యను సక్రమంగా నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అదేవిధంగా పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు, విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అదేవిధంగా పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులు మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా విద్యార్థులకు ఉచిత పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను పంపిణీ చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకుడు షాకీర్ ను శ్రీశైలం గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తో పాటు ఉపాధ్యాయ బృందం మరియు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



మహేశ్వరం,ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి) : మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపల్లి నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య 34వ వర్ధంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువకిశోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ప్రజలు నీళ్లు నిధులు నియామకాలు ప్రతి తెలంగాణ పౌరుని సొంతమని తెలంగాణ సాధనలో భాగంగా తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా పెట్రోల్ పోసుకొని ప్రాణ త్యాగం చేసుకున్న అమరుడు సిరిపురం యాదయ్య ను తెలంగాణ గడ్డ మరువదని అన్నారు. తెలంగాణ సాధన కోసం తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా అమరుడైన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 5 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో యాదయ్య కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లాటి యాదయ్య, మహేశ్వరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మహేశ్వరశ్రీ సిపిఐ మండల కార్యదర్శి దేవేంద్ర గౌడ్, బ్రహ్మచారి, రాములు నరేష్ రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లిలో రేడియల్ రోడ్ భూసేకరణపై గ్రామసభ

**81 కి.మీ. రోడ్డు ప్రాజెక్టుకు 26.579 ఎకరాల భూమి సేకరణకు ప్రతిపాదన**



పరిగి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) : పరిగి మండలం రావులపల్లి గ్రామంలో రేడియల్ రోడ్ నం.2 భూసేకరణకు సంబంధించి మంగళవారం గ్రామసభ నిర్వహించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) సమీపంలోని బుద్వేల్ నుంచి నాచారం (ఎన్ హెచ్-167 ఎన్) వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ (ఫేజ్-××) కోసం భూసేకరణ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ రోడ్డు మొత్తం 81 కిలోమీటర్ల పొడవునా రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల గుండా నిర్మించనున్నారు. ఫేజ్-××లో భాగంగా నాగార్ కుంట నుంచి నాచారం వరకు (సిహెచ్: 25o000 నుంచి 81o100 వరకు) పనులు చేపడతారు. రావులపల్లి గ్రామ పరిధిలో సుమారు 26.579 ఎకరాల పొడి (మెట్ట) భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ అనిల్ బాబు, గ్రామ సర్పంచ్, సర్వేయర్ కిరణ్, గిర్దావర్ దివ్య, జీపీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. రైతులతో భూసేకరణ వివరాలు, పరిహారం చెల్లింపు విధానం, చట్టపరమైన అంశాలపై అధికారులు చర్చించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రకారం, ఈ ప్రాజెక్టుకు భూసేకరణ చట్టంలోని అధ్యాయాలు ×× ఓ ××× నుంచి మినహాయింపు (సెక్షన్ 10 ఏ) ఇచ్చినట్లు అధికారులు వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వికారాబాద్‌ను పునరావాసం అలాగే పునరుద్ధరణ (ఆర్‌ఆర్) అధికారిగా నియమించినట్లు తెలిపారు. సెక్షన్ 11(4) ప్రకారం నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి భూములపై కొనుగోలు, విక్రయాలు లేదా ఎటువంటి లావాదేవీలు చేయరాదని స్పష్టం చేశారు. భూసేకరణపై ఎవరైనా అభ్యంతరాలు లేదా పరిహార చర్చల కోసం అభ్యర్థనలు ఉంటే 60 రోజుల్లోగా జిల్లా కలెక్టర్/అధికారుల వద్ద దాఖలు చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ అమలుతో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## త్రిబుల్ వన్ సర్వే నంబర్‌లో ఏం జరుగుతుంది!





- దర్గాగా అక్రమ నిర్మాణం
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- కోట్ల విలువైన భూమిని కాజేసేందుకు దోస్తీ కట్టారా!
- వి వి హెచ్ ఎస్ భూమిని రక్షించాలంటూ కోరుతున్న విద్యావంతులు
- అక్రమార్కుల చేతిలో ప్రభుత్వ భూమి

తాండూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో వివాద స్పందంగా ఉన్న త్రిబుల్ వన్ (111) సర్వే నెంబర్ భూమిలో అసలేం జరుగుతుంది అనే ప్రశ్న అందరిలో మెదులుతుంది. సర్వే నెంబర్ 111 లో గల 14 ఎకరాల పై చిలుకు భూమి ప్రభుత్వానిదే అని నిర్ధారించే ప్రభుత్వ అధికారులే స్వయంగా ఇచ్చిన నివేదికను సైతం అపట్లో బట్టబయలు చేశారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో భయం పుట్టుకొని ఆ భూమిని కాజేసేందుకు ఏం చేయాలి అనే ఆలోచనతో ప్రణాళిక బద్ధంగా చేసేశారు. అయినా కొందరు తలొంచకపోవడంతో ఈ వ్యవహారం తెరపైకి వచ్చింది. అయినా కూడా అక్రమ వ్యవహారానికి హద్దులేకుండా పోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదంతా కూడా తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి అతి చేరువలోనే జరుగుతున్న కూడా ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆ పెద్ద ఆఫీసర్ కార్యాలయం కూడా అదే సర్వే నంబర్లో ఉండడం విశేషం. అంతే కాకుండా అదే రోడ్డో నిత్యం కార్యాలయానికి రాకపోకలు కూడా సాగిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదేందుకు అసలు ఏం జరుగుతుందని గుసగుసలాడుతున్నారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, పాఠశాల యాజమాన్యం పూర్వ విద్యార్థుల మంటూ చలామణి అవుతున్న అందరు ఒకటై దోస్తీ కట్టారా ! అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఘనంగా మాజీ సియం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- పేదల పెన్నిధి మాజీ సియం, కేసిఆర్ - పెద్దేముల్ ఉప సర్పంచ్ డివై ప్రసాద్**



పెద్దేముల్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి (డీ సురేష్): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును గ్రామ ఉప సర్పంచ్ డివై ప్రసాద్, పలువురు పార్టీ నాయకులతో కలిసి కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ డివై ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా అనేకమంది పేదలకు సంక్షేమ పథకాలు అందించి పేదల పెన్నిధిగా నిలిచారని చెప్పారు. ఎంతో కష్టకాలంలో కూడా ఉన్న రైతుల పాలిట ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు అభివృద్ధి పథకంలో ముందుకు సాగించాడని వివరించారు. అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి చాకలి రాములు, గ్రామ కమిటీ కార్యదర్శి మామిండ్ల వెంకటయ్య, వార్డు సభ్యులు అంజిలయ్య, యాదయ్య, పార్టీ నాయకులు కుమ్మరి విఠల్, అజీమ్, శీను, కొండారు మాణిక్యం,నర్సింలు, రాజు, ఎల్లప్ప, రాంచంద్రి, యూసుఫ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపితకు ఘనంగా జన్మదిన వేడుకలు ..







బాలాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక, తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని మీర్పేట్ సర్కిల్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి తో కలిసి జిల్లెలగూడ చెరువు కట్టమీద గల కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి 101 కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కేక్ కట్ చేసి పారిశుద్ధ కార్మికులకు మరియు మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, పేదలకు, గిరిజనులకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మహానేతగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. పుట్టిన బిడ్డ నుండి వృద్ధాప్య దశ వరకు ప్రతి పేద బిడ్డను కడుపులో పెట్టుకొని కాపాడుకున్న కుటుంబ పెద్దన్న పాత్రను పోషించాడన్నారు. బీడు భూముల్లో సిరులు పండింపజేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన రైతు బిడ్డగా కీర్తించబడ్డారన్నారు.అధికారం పోయినా,కొందరు దొంగలు గులాబీ జెండాతో గెలిచి వెన్నుపోటు పొడిచి మోసం చేసి వెళ్లినా,అధికార పార్టీ నాయకులు ఎన్ని రకాలుగా వేధింపులకు గురిచేస్తూ, వ్యక్తిగతంగా దూషించినా...తెలంగాణే ఆశగా,శ్వాసగా బతుకుతున్న రాష్ట్ర ప్రజల గుండె ధైర్యం, ఆయన అని కొనియాడారు. మరోసారి కాబోయే ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారికి దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క రాజేందర్ రెడ్డి, భూపేష్ గౌడ్, శ్రీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, సునీత, బీరప్ప, అంజయ్య, రమేష్, విజయ్, మోహన్ నాయక్, సాయికుమార్, అనిల్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, ధనలక్ష్మి, రామకృష్ణ, యాదగిరి, జ్ఞానేశ్వర్, హేము నాయక్, జంగారెడ్డి, జంగయ్య గౌడ్, హనుమంతరావు, రామన్, స్వర్ణలత, నిర్మల రెడ్డి, బిందు, భాస్కర్, చరణ్ బస్వ్య, భరత్, పూర్ణచందర్ రెడ్డి, సాయికుమార్, సాయి చరణ్, కిషన్ చారి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)కి వినతి పత్రం అందజేసిన
- రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు



కలెక్టరేట్, మహేశ్వరం ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి) : గత వారం సీసీఎల్ఏ కార్యాలయం నుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు, రంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న (42) వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నాయి. ఈ సందర్భంగా, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని మాలో చాలా మంది వయోపరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ముఖ్యంగా, ఈ 632 మంది సిబ్బంది మరియు వారి కుటుంబాల సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు జీవనోపాధి పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో, వారి సేవలను నిలిపివేయడం వలన తీవ్రమైన ఆర్థిక మరియు సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని విన్నవించుకోవటం జరిగింది.ఈ కార్యక్రమంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, రాజు, అనిల్, శ్రీనివాస్, పరమేశ్వర్, సుజాత, కామాక్షి, వనజ, వివిధ కలెక్టరేట్, ఆర్డీఓ మండల ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఘనంగా నిర్వహించిన కొప్పుల మహేష్ రెడ్డి**



పరిగి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన నాయకుడిగా, పదేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా, దూరదృష్టి గల నేతగా కేసీఆర్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్రాన్ని పేదరికం నుంచి బయటపడేసి, రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చిన నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, 13 వ వార్డు కౌన్సిలర్, మీర్ తాహేర్ అలీ, అఖిల్ నయీం, మండల అశోక్, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నూతన కౌన్సిలర్లు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే పోటీలు

- బాలికల ప్రతిభకు పురస్కారాలు



పరిగి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలోని ది గ్లోబల్ డిజి స్కూల్, పరిగి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన గ్లోబల్ స్కూల్ విద్యార్థినులకు 1వ, 2వ, 3వ స్థానాలు పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ సంస్థల ప్రిన్సిపాల్ ముజీబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిగి 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో ఇటువంటి ప్రతిభను వెలికితీయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే వంటి కళల్లో నైపుణ్యం సాధించడం అవసరమని, వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నేత సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సందీప్ గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ**



చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకుడు తాళ్ల సందీప్ గౌడ్ జన్మదిన వేడుకలు బీజేపీ బీజేవైఎం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలకు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి గుండ్యాగారి వెంకట్ రెడ్డి, కేశవల్లి వెంకట్ రాం రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఉమా శంకర్ రెడ్డి, రవికిరణ్, జయశంకర్, భీమ్ రెడ్డి, బద్ది కృష్ణ, తిరుపతి రెడ్డి, నాగరాజు కృష్ణ, బల్ రెడ్డి, ధనుష్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, అఖిలేశ్వర్ రెడ్డి పాల్గొని సందీప్ గౌడ్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ గౌడ్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.

## కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్టలో "ఘనంగా తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్" జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ మాజీ హైటెక్ కార్పొరేటర్ జగన్**



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లార్డ్ బస్టాప్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరుగగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ జగన్ కేక్ ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో, డివిజన్ అధ్యక్షులు, రుద్ర అశోక్ మాజీ అధ్యక్షులు, మల్లేష్ గౌడ్, బొగ్గుల సురేష్, మల్లారెడ్డి, నాయకులు, కొలకల జైహింద్, వేణు యాదవ్, పాపయ్య గౌడ్, విట్టల్ మురళీ, గిరి, నాగరాజు, మహేందర్ రెడ్డి, సాజిత్, మనోజ్ బసవేశ్వర్ గణేష్, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, రాయి విగ్నేష్, భాగ రాజేష్, మహేష్, మనోజ్ ప్రభాకర్, రామరాజు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

## కేంద్ర మంత్రి బండి సంజయ్...

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ) బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని, బాల్య వివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలను



పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛందా సంస్థ డైరెక్టర్ రాజ్ కమల్ రెడ్డి కోఆర్డినేటర్ పోలవేణి భూమేష్, భూపాలపల్లి కో ఆర్డినేటర్ తిరుపతి, ఒంటెల కరుణాకర్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కమ్యూనిటీ మొబిలైజర్లు లత, శ్యామల, లహరి, కోమలత, శ్రీలత, ప్రభా లత తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వైస్ చైర్మన్ ఓంకారి నవీన్‌కు ఘన సన్మానం...

మెట్‌పల్లి, ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి): మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన స్టార్ ఈ.ఎన్. టి హాస్పిటల్ మేనేజర్ ఓంకారి నవీన్ ఆహ్వానం మేరకు డెల్టాకేర్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ యాజమాన్యం తరఫున నవీన్ కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు, ఆధునిక పరికరాలు మరియు రోగులకు అందిస్తున్న సదుపాయాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే



వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి వైద్య సంస్థపై ఉందని ఈ సందర్భంగా నవీన్ తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెల్టాకేర్ డయాగ్నస్టిక్ సెంటర్ వైద్యులు, సిబ్బంది మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలో కలుషిత నీటి సమస్య

## అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలవిజ్ఞప్తి

మెట్ పల్లి,ఫిబ్రవరి17,(ప్రజా జ్యోతి): మెట్ పల్లి పట్టణంలోని 14వ వార్డులో మిషన్ భగీరథ నల్ల ద్వారా వచ్చే తాగునీరు కలుషితంగా వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కిరాయికి ఉంటున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయంపై గృహిణి ఎశమేని నాగవ్వ మాట్లాడుతూ: మేము కిరాయికి ఉంటున్నాం. ఈ ఇంట్లో బోర్ లేదు. నల్ల నీరే మా కుటుంబానికి ఆదారం. కానీ ఇలా మురికి, కలుషిత నీరు వస్తే త్రాగడానికి, స్నానానికి, వంటకు, బట్టలు ఉతకడానికి ఎలా ఉపయోగించాలి?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలకు ఈ పరిస్థితి మరింత ప్రమాదకరమని తెలిపారు. కలుషిత నీరు వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎశమేని నాగవ్వ తో పాటు స్థానిక ప్రజలుఅధికారులకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి నాణ్యతను పరీక్షించాలని



పైప్‌లైన్లను పరిశీలించాలని శుద్ధమైన తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కొడిమ్యాల,ఫిబ్రవరి 17,(ప్రజాజ్యోతి): మండలంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6 నుంచి 10వ తరగతి వరకు సీట్ల కోసం ఆన్లైన్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ లావణ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల విద్యార్థులు కులం, స్టడీ సర్టిఫికేట్లు, ఫోటో, ఆధార్, ఫోన్ నంబర్ తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# 23 వారాల్లో జన్మించిన శిశువులకూ ప్రాణరక్షణ సాధ్యం

## -హైరిస్క్ గర్భధారణల్లో 'గోల్డెన్ అవర్' కీలకం
## - మెడికవర్ వైద్యుల అవగాహన సదస్సు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ) కేవలం 23-24 వారాల్లో జన్మించిన శిశువులనూ అత్యాధునిక వైద్య సదుపాయాలతో కాపాడవచ్చని మెడికవర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు వెల్లడించారు. మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో హైరిస్క్ గర్భధారణలు మరియు నెలలు నిండక ముందే జన్మించిన శిశువుల చికిత్సపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోనేటలిస్టు డాక్టర్ రవీందర్ రెడ్డి, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధుమోహన్, గైనకాలజిస్టు డాక్టర్ భార్గవి మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణుల విషయంలో ప్రతి నిమిషం విలువైనదని, ముఖ్యంగా శిశువు జన్మించిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని తెలిపారు. ఈ సమయంలో సరైన నీయోనేటల్ చికిత్స అందితే ప్రాణాపాయం గణనీయంగా తగ్గుతుందన్నారు. ప్రతి పది మంది శిశువుల్లో ఒకరు నెలలు నిండక ముందే జన్మిస్తున్నారని, వీరిలో చాలామందికి వెంటనే శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, ప్రత్యేక పోషకాహార నిర్వహణ మరియు నిరంతర పర్యవేక్షణ అవసరమవుతుందని వివరించారు. 23-24 వారాల్లో జన్మించిన శిశువుల సంరక్షణ అత్యంత సవాలుతో కూడుకున్నదైనా, ఆధునిక ఎన్ఐసీయూ (NICU) సదుపాయాలతో విజయవంతంగా చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు.హైటెక్‌సిటీ మెడికవర్ ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్‌లో 24 గంటల నీయోనేటాలజీ సేవలు, ఆధునిక ఎన్ఐసీయూ యూనిట్,



పీడియాట్రిక్ సర్జరీ విభాగం, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. హైరిస్క్ గర్భధారణలు, నవజాత శిశువుల సమస్యలను తొలిదశలోనే గుర్తించి సరైన వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉంటాయని సూచించారు. తీవ్రమైన రక్తహీనత, రక్తపోటు, మధుమేహం, శిశువు ఎదుగుదల లోపం వంటి సమస్యలు గర్భధారణ సమయంలోనే గుర్తించవచ్చని, వీటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులను సంప్రదించాలని వైద్యులు సూచించారు. పుట్టుకతో శస్త్రచికిత్స అవసరమైన సమస్యలను ప్రసూతి వైద్యులు, నియోనేటాలజిస్టులు, పీడియాట్రిక్ సర్జన్ల సమన్వయంతో సురక్షితంగా పరిష్కరించవచ్చని తెలిపారు.కరీంనగర్ మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ కోట కర్నాకర్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాటాకర్ల ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్, వార్డు సభ్యుడు పుల్లూరి సంతోష్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, కేటీఆర్ సేన గూడూరు గ్రామ అధ్యక్షులు చెక్కపెల్లి వెంకటేష్, యువజన ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ కళ్యాణ్, యువజన ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్, పార్టీ నాయకులు మాధవరం శిరీష్, మెరుగు వెంకటేష్, ఎదునూరి అజయ్, వంగూరి గోపి తదితరులు పాల్గొన్నారు.
నాయకులు కేసీఆర్ దీర్ఘాయుష్షు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.



# పరిమితికి మించినా...

- రైట్... రైట్...
- ప్రైవేట్ వాహనాలకే నిబంధనలు
- ఆర్టీసీ బస్సులపై చర్యలు శూన్యం
- ఓవర్‌లోడ్, అతివేగంతో ప్రమాదాల ముప్పు
- చోద్యం చూస్తున్న అధికారులు

హుజురాబాద్, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి : ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమని, ప్రభుత్వ బస్సుల్లోనే భద్రత ఉందని ప్రచారం చేసే ఆర్టీసీ వాస్తవ పరిస్థితుల్లో మాత్రం ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో భద్రతా ప్రమాణాలు కేవలం పేపర్‌లకే పరిమితమయ్యాయన్న



ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జమ్మికుంట ఫ్లైఓవర్‌పై ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న బస్సు టైర్లు పగిలి ప్రమాదానికి గురైన ఘటన స్థానికులను ఆందోళనకు గురి చేసింది. అదృష్టవశత్తు పెద్ద ప్రమాదం తప్పినా, ఇది వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేసింది. గతంలో హుజురాబాద్ బస్టాండ్‌లో ఒక డ్రైవర్ "బస్సు ఓవర్‌లోడ్ అయింది, నడపను" అంటూ బస్సును నిలిపివేయాల్సి రావడం పరిస్థితి తీవ్రతను చాటిచెప్పింది. మహాలక్ష్మి పథకం అమలుతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో రద్దీ మరింత పెరిగింది. అయితే, అదే స్థాయిలో అదనపు బస్సులు, సిబ్బంది, భద్రతా చర్యలు పెంచకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.

– పరిమితికి మించి ప్రయాణికులు... ప్రమాదానికి ఆహ్వానం

బస్సుల్లో కూర్చునే సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడం నిత్యకృత్యంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. నిలబడేందుకు కూడా స్థలం లేకుండా, మెట్లపై, ద్వారాల వద్ద వేలాడుతూ ప్రయాణించే దృశ్యాలు మనకు కనిపిస్తూనే ఉంటాయి. సాధారణంగా 50-60



మందికి అనుమతించే బస్సుల్లో 100 మందికి పైగా ప్రయాణించడం ప్రమాదాన్ని ఆహ్వానించడమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

– ఓవర్‌లోడ్, అతివేగమే ప్రమాదాలకు మూలం




ప్రైవేట్ వాహనాల్లో ఓవర్‌లోడ్, అతివేగం కనిపిస్తే వెంటనే జరిమానాలు, కేసులు నమోదు చేస్తున్న రవాణాశాఖ అధికారులు అదే తప్పిదాలు ఆర్టీసీ బస్సుల్లో చోటుచేసుకున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సమయపాలన పేరుతో వేగ పరిమితులను దాటి బస్సులు నడపడం ప్రమాదాల ముప్పును మరింత పెంచుతోంది.

– నిబంధనలు ప్రైవేట్ వాహనాలకేనా

చట్టాలు, నిబంధనలు అందరికీ సమానమా లేక ప్రభుత్వ రంగ సంస్థలకు మినహాయింపులా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఆటోలకు ఫైన్లు విధించే అధికారులు, అదే దృశ్యం బస్సుల్లో కనిపించినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

– చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

బస్టాండ్లు, ప్రధాన రహదారులపై పరిమితికి మించి ప్రయాణికులతో బస్సులు తిరుగుతున్నా సంబంధిత శాఖలు స్పందించడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు, కమిటీలు ఏర్పాటు చేయడం తప్ప ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

– ప్రయాణికుల ప్రాణాల భద్రత ఎవరి బాధ్యత

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమన్న నమ్మకంతోనే ప్రజలు వాటిని ఆశ్రయిస్తున్నారు. అతివేగం ఓవర్ లోడ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్న ఆర్టీసీ, రవాణా శాఖ పట్టించుకోకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రయాణికుల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత యాజమాన్యం, రవాణా శాఖ అధికారులపై ఉంది. ఓవర్‌లోడ్ నియంత్రణ, వేగ నియంత్రణ, అదనపు బస్సుల ఏర్పాటు, కఠిన తనిఖీలు వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

– ముందస్తు చర్యలు లేకపోతే...

ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు ప్రమాదం జరగకుండా ముందే నివారణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే "సురక్షిత ప్రయాణం" అన్న నినాదం కేవలం ఫ్లెక్సీలకే పరిమితమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, టి ఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బి ఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేసి చావుకి ఎదురెళ్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో శిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.తెలంగాన రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గంగారెడ్డి,మాజీ సర్పంచ్ నాగిరెడ్డి ,మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్ ,మాదూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య-వినయ్ కుమార్, నాయకులు నలుమాచు రామకృష్ణ, గొల్లపల్లి శ్రావణ్ కుమార్, మంద నరసయ్య, మహమ్మద్ అజ్జు ,కోమల రాజేశం, జహీర్ ,సిపల్లి గంగయ్య, లోక రాజేశ్వర్ రెడ్డి, బైరి కన్నయ్య, బిసవేని రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 17: ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్





అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.
కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి సహాయం....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకూరుపల్లికి చెందిన సాధవేని శేఖర్ గత నెలలో కూరగాయలు అమ్ముకొని తిరిగి వస్తూ ఉండగా బైకు అదుపుతప్పి కింద పడి తలకు తీవ్ర గాయాల కోమాలోకి వెళ్ళాడు బాధితుడు కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని అతని క్లాస్మేట్ తమ



వంతు సహాయంగా 5000 రూపాయలను బాధిత కుటుంబాన్ని పరామర్శించి తండ్రి సాధవేని ముత్తయ్యకి అందజేశారు.ఇంకెవరైనా తోచిన రీతిలో తమ వంతు సహాయం చేయాలని 94922486 06కు ఫోన్ పే చేసి పాపన్న హస్తం అందించాలని తోటి క్లాస్మెంట్లు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి సురేష్ ,శ్రీనివాస చారి ,కొలకాని రమేష్ పాల్గొన్నారు

# అనాథ శవ దహన సంస్కారాలకు ఆర్థిక చేయుత

చొప్పదండి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి): చోప్పదండి పట్టణానికి చెందిన అనాథ వ్యక్తి విశ్వనాథ్ మంగళవారం మృతిచేందాడు.ఆయన దహన సంస్కారాల ఖర్చుకు కాంగ్రెస్ నాయకురాలు సింహాచలం తులసి-ప్రభాకరచార్యులు 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. నలుబై ఏళ్ల క్రితం అనాథగా చోప్పదండి పట్టణానికి వచ్చిన విశ్వనాథ్ స్థానిక వతన్ హోటల్ లో చాలకాలం పనిచేశాడు. రహిమ్ అనే వ్యక్తి కి రైల్లు లో దోరికిన విశ్వనాథ్ ఆలనపాలన ఆయనే చూశాడు. ఆయన మరణించిన తర్వాత హోటల్ యజమాని ఆబిద్ ఆలీ ఆలనపాలన చూసుకున్నాడు. రోడ్డు వేడల్పులో హోటల్ మూతపడింది.ఏవరో ఓక్కరు ఇచ్చిన ఆహారం తో బతుకువేళ్ళాదీశాడు.మంగళవారం అనారోగ్యం తో మృతిచేందాడు.హిందు సాంప్రదాయ పద్ధతిలో దహనసంస్కారాలు చేయాటానికి పట్టణానికి చెందిన తులసి- ప్రభాకరచార్యులు ఆర్థిక చేయుత అందించటాన్ని పలువురు అబినందించారు.



# టిపిసిసి సాంస్కృతిక సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

చొప్పదండి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి): ఉద్యమ కవి, మావురాల ఎల్లమ్మ సాంగ్ ఫేమ్ గాయకులు, టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలో పేదలకు అందిస్తున్న సంక్షేమంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఎంపికైన వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ లను ఆయన అభినందించారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధి బాధ్యత ఎమ్మెల్యేదేనని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చాకుంట సర్పంచ్ పురం రాజేశం, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి జనార్దన్, కొలిమికుంట మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపిటిసి కుందేళ్ళ కవిత బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుస భీమన్న, సింగసాని మల్లేష్, శ్రీకాంత్, కోలపురి ప్రభాకర్,మచ్చ రమేష్, కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధ్యతతో పని చేయండి
## చిరకాలం ప్రజల గుండెల్లో ఉంటారు: మంత్రి తుమ్మల

- సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దండి.. మంత్రి తుమ్మల
- మంత్రిని కలిసిన మున్సిపాలిటీ పాలకవర్గం



**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి)** ఇటీవల సత్తుపల్లి మున్సిపాలిటీలో గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం చైర్పర్సన్ మహమ్మద్ రెహానా బేగం,వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, కౌన్సిలర్ అభ్యర్థులు ఎన్నుకొని ప్రమాణస్వీకారం కొనసాగించారు. మంగళవారం నూతన పాలకవర్గంతో పాటు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ స్వగృహమైన గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల అందర్నీ అభినందించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మీరు గెలిచేందుకు ప్రతి ఒక్కరు శాయశక్తుల శ్రమించారని, భవిష్యత్తులో కూడా గెలుపు ఇదే విధంగా ఉండాలని, మిమ్మల్ని ప్రజలు కోరి ఎన్నుకున్నందుకు,ప్రజలకు మంచి సౌకర్యాలు అందించి, సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, పారిశుద్ధ్యం పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. సత్తుపల్లిని సమస్యలు లేని సత్తుపల్లి గా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వార్డ్ కౌన్సిలర్లు, కమల్ పాషా,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వేంసూరు, ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు మర్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పగట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్లు యర్రా రమేష్, పోతురాజు చక్రధరరావు, దొడ్డా శోభనాచలం, జంజునూరి కృష్ణకుమారి వరప్రసాద్, కుక్కపల్లి ధనలక్ష్మి కిరణ్, మాజీ చెరుకు అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి కంటే వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, మండల యువజన అధ్యక్షులు కొండపల్లి రాంబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడు రామదాసు, జోనల్ కమిటీ అధ్యక్షులు మందపాటి మహేశ్వరరెడ్డి, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, కుక్కపల్లి సుధాకర్, ఎండి లాల్ బుడే, గొర్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, గొర్ల రామమోహన్ రెడ్డి, గరిగంటి రాంబాబు, దొడ్డ చెన్నకేశవరెడ్డి, పుల్లారెడ్డి, ఈడ కృష్ణారావు, బోయ యేసు, పిల్లి వెంకటేశ్వరరావు, పోతురాజు పౌలురాజు, వెంకట నర్సారెడ్డి, మొరంపూడి ప్రసాద్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
## గాయపడిన వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది



**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ గాయపడిన సంఘటనలో 108 సిబ్బంది తక్షణమే సేవలు అందించి ప్రాణాపాయం ఇబ్బంది లేకుండా కాపాడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల చెరుకుపల్లి రోడ్డు లో ద్విచక్ర వాహనదారుడు తన అక్క, భార్యతో అన్నపురెడ్డిపల్లి వైపు వెళుతుండగా పాప అడ్డురావడంతో ద్విచక్ర వాహనం పడిపోయి,కూరం భద్రమ్మకు కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది గొల్లమందల కృష్ణ,పైలెట్ ఏకాంత సంఘటన స్థలానికి చేరుకొని రక్తస్రావం కాకుండా,కట్లు కడుతూ, సెలైన్ బాటిల్ పెడుతూ, ఆమె భయపడకుండా ఉండేందుకు ధైర్యాన్ని అందిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడినారు. ఈ విధంగా సత్వర సేవలు అందించడం పట్ల ప్రోగ్రాం మేనేజర్ శేఖర్ నజరుద్దీన్ అభినందించారు.

## కల్లూరులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కల్లూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ పుట్టినరోజు సందర్భంగా కల్లూరు టిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ బాబు సహా పార్టీ నేతలు రాజకీయ నాయకులు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు జాతీయ రహదారి కూడలి లో సౌమ్య మెడికల్ వద్ద బి ఆర్ ఎస్ శ్రేణులు కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నూతన కౌన్సిలర్స్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, దార్ల చిన్న లక్ష్మి కనపర్తి శ్యామల రాజ్, సహ పలువురు బి ఆర్ఎస్ నేతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె సి ఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని కేసీఆర్ కు ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గులాబీ శ్రేణులు కె సి ఆర్ ఆయుఆరోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ దవాఖానాలో రోగులకు బ్రెడ్, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల కృష్ణ, మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు, నందిగం ప్రసాద్, వెంకటేశ్వరరావు, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, సరాబు, వల్లభనేని రవి, కట్ట. ఆర్లప్ప, విశ్వనాథం, బైర్ల వెంకటేశ్వర్లు, ఖమ్మం పాటి రమేష్, బానోతు కృష్ణ, సిహెచ్. కిరణ్, దార్ల నరసింహారావు, షేక్. కమలి, షేక్ రావుఫ్, సయ్యద్ ఇంతియాజ్, కోరుకొప్ప ప్రసాద్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కె.పుల్లారావు, అజ్మీర జమలయ్య కంచపు సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పార్టీ యూత్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారేని కలిసిన ఏఎంసీ చైర్మన్ దోమ

**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ ను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షరీఫ్ మంగళవారం మర్యాదపూర్వకంగా గండుగులపల్లిలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ మంచి మెజారిటీతో గెలిచిందని, కష్టపడినందుకు వారిని అభినందించారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించి, ఎప్పుడు గెలుపు ఇలానే ఉండాలి,ప్రజలు మీ పక్షానే ఉండాలి అని వారికి తెలిపారు. ప్రజలకు మంచి చేస్తే వాళ్లే మనల్ని దీవించి గెలుపు దిశకు నడిపిస్తారని సూచించారు.



# సత్తుపల్లి చరిత్రను తిరగ రాసిన మట్టా బ్రాండ్

- 13 ఏళ్ల నిరీక్షణ ఫలితం... మునిసిపల్ చైర్ పర్సన్ పదవి
- నమ్మినవారికి అండగా మట్టా కుటుంబం
- మైనారిటీకి ఉన్నత స్థితి ఇచ్చి చరిత్రకెక్కిన మట్టా కుటుంబం
- ఎన్ని ఆశలు చూపిన తలవంచని ధీరుడు దయానంద్













**సత్తుపల్లి ఫిబ్రవరి17(ప్రజా జ్యోతి)** నేటి ఆధునిక సమాజంలో ప్రతి మానవుడు ఏదో ఒక వీక్ పాయింట్ కు తలవంచుతాడు. అక్కడో, ఎక్కడో కాకపోయినా డబ్బు విషయంలో కచ్చితంగా స్వార్థం చూపించే రోజులలో నిస్వార్థంగా, కల్మషం లేకుండా,నమ్మిన వారికి లైఫ్ ఇవ్వాలి,అన్యాయాలు అబద్ధాలు, దోపిడీలు నా దరికి చేరకూడదు అనే నినాదంతో సత్తుపల్లి చరిత్ర తిరగరాసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్. స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన తరువాత ఎన్నో ఆఫర్లు వచ్చినా,వాటికి తలవంచకుండా,తను నమ్మిన వారికి ఉన్నత పదవి ఇవ్వాలనే తపన మాత్రమే తనలో ఉండి,అదే మాటను,అదే ఆలోచనను, అదే ధోరణిలో మహమ్మద్ కమల్ పాషా వారి సతీమణి మహమ్మద్ రెహనా బేగం 20 వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందినారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఆన్ రిజర్వ్ మహిళ కావటంతో ఆమెకే మున్సిపల్ చైర్పర్సన్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. బయటనుంచి మంచి,మంచి ఆఫర్లు వచ్చినా,నాకు వద్దు అని మైనారిటీ మహిళలకు ఉన్నత పదవి ఇచ్చి సత్తుపల్లి చరిత్రను తిరగరాశారు. మహమ్మద్ కమల్ పాషా గత 13 సంవత్సరాల నుంచి నన్ను అంటిపెట్టుకొని,నాతో ఉంటూ ప్రతి కార్యక్రమంలో నాకు తోడుగా ఉంటూ, పార్టీతో సంబంధం లేకుండా మట్టా నాకు ఉంటే చాలు అనే విషయంలో మట్టా ను వదులుకోకుండా,ఉండబట్టే ఈరోజు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి వారి దాసోహం అయ్యింది. నిజాయితీకి పట్టం కట్టినట్లుగా ,కష్టపడ్డ వారికి పదవులు వాటి అంతట అవే వస్తాయని, కష్టపడే వారిని కచ్చితంగా పార్టీ గుర్తిస్తుందని వివరించారు. ఎన్నో సంవత్సరాల బంధం, నమ్ముకున్న బంధానికి, విలువలు కాపాడే విధంగా పదవి రావడం సత్తుపల్లి మున్సిపాలిటీలో మైనారిటీలో తొలి మహిళగా రికార్డు బద్దలు కొట్టారు. డబ్బులు ఆశిస్తే కోట్లలో వస్తాయి,కానీ ఆశించకుండా నీతి, నిజాయితీగా పదవి ఇవ్వటం పట్ల సత్తుపల్లి ప్రజలు నిజాయితీకి అద్దం పట్టినారని ఆ నోట,ఈ నోట మారుమోగుతుంది. ఏది ఏమైనా ఇంత నిజాయితీగా ఈ రోజుల్లో ఉండటం చాలా అరుదు. ప్రతి సంవత్సరం కమల్ పాషా నిరుపేదలకు అన్నదానం చేస్తూ, నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ,కచ్చితంగా మట్టా కుటుంబం సమక్షంలోనే పంచేవారు. మీ వెంటే నేను అనే నినాదంతోటి ఈరోజు మహమ్మద్ కమల్ భాష కుటుంబం ఆనందోత్సవాలతో పట్టణానికే ఆదర్శంగా నిలిచిపోయారు. ప్రస్తుతం రాజకీయాల్లో నీతి నిజాయితీగా ఉన్నందుకు, సమాజంలోని యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని నిబద్ధత నిజాయితీతో, పలువురికి ఆదర్శంగా, సమాజానికి అభివృద్ధికి దోహద పడేలా, అలాంటి వ్యక్తిని మార్గదర్శకంగా తీసుకోవచ్చు.

# తమ్ముడు గెలుపులో అన్న కీలకం

- వైస్ చైర్మన్ పదవి రావడంలోనూ
- అన్ని వర్గాలను సమన్వయం చేసిన పెండేల హరికృష్ణ
- మంచి మెజార్టీతో పెండేల రాజు గెలుపుకై కృషి
- బాధ్యతయుతంగా ఉంటూ వైస్ చైర్మన్ కోసం చక్రం తిప్పిన వైనం
- అందరి సహకారంతోనే సాధ్యం

















**ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి:** సాధారణంగా ప్రతి ఇంట్లో ఇంటి పెద్దగా ఉన్న అన్న తమ్ముళ్లు, చెల్లెళ్ల ఆనందం కోసం ఎంతో తాపత్రయ పడుతుంటాడు. అదే అన్న తన తమ్ముళ్లు, చెల్లెళ్లు ఉన్నత స్థాయిలో ఉంటే ఆ వ్యక్తి ఆనందానికి అవధులు ఉండవనేది వాస్తవం. అంతటితో ఆగకుండా మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ఇంటి పెద్దగా అన్న ఎంతో ముందు చూపుతో ఆలోచించడం అరుదుగా చూస్తుంటాం. ఇదే తరహాలో తన తమ్ముడిని రాజకీయంగా అధికార కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా టికెట్ సాధించడంతో పాటు ఆయన గెలుపులో అన్న పాత్ర ఎంతో ఉంది. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పెండేల రాజు తో పాటు మరికొందరు పోటీపడ్డారు. అప్పటివరకు ఎవరికీ టిక్కెట్ వస్తుందో తెలియని పరిస్థితి. కానీ ఒక్కసారిగా పెండేల రాజు అన్న పెండేల హరికృష్ణ ఎంట్రీతో సీన్ మొత్తం రివర్స్ అయిందనే చెప్పొచ్చు. గత రెండు పర్యాయాలు ఇదే వార్డు నుండి పోటీ చేసి మున్సిపల్ వైస్ చైర్మన్ గా కొనసాగిన వ్యక్తిని కాదని, కేవలం పార్టీకి విధేయుడుగా కొనసాగుతున్న పెండేల రాజు తో పాటు పెండేల హరికృష్ణ వల్లనే ఎక్కడ ఆలోచించకుండా ఎమ్మెల్యే కురం కనకయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిర్ణయించి, బి ఫామ్ ఇవ్వడం జరిగింది. ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ రాని ఒక వ్యక్తి ప్రతిపక్ష పార్టీ నుండి పోటీ చేయడం, మరో వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అయినా కానీ పెండల హరికృష్ణ తన తమ్ముడు పెండేల రాజు గెలుపు కోసం ఎన్నో వ్యూహాలు, రాజకీయ చతురతను ప్రదర్శించి అన్ని వర్గాలను ఏకం చేయడంలో సఫలీకృతుడయ్యాడనే చెప్పొచ్చు. ప్రతిపక్ష పార్టీల ఎత్తులకు పైఎత్తులు వేస్తూ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల సూచనలు, సలహాలతో పాటు 17వ వార్డు నాయకులు, ముఖ్యులతో అనుక్షణం చర్చిస్తూ వార్డులో ఎక్కడా కూడా నెగిటివ్ టాక్ లేకుండా ముందస్తు ప్రణాళికలతో నడవడం వల్ల సుమారుగా 358 ఓట్ల మెజార్టీ రావడానికి కారణమనే చెప్పొచ్చు. మరి ముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు నుంచి ఇతర పార్టీలకు చెందిన వారిని భారీ స్థాయిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేర్పించి ఇక అవార్డులో వార్ వన్ సైడే అని ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా కృషి చేయడం జరిగింది. తన తమ్ముడిని వార్డు కౌన్సిలర్ గా గెలిపించడంతోనే తన బాధ్యత పూర్తి అయ్యిందని అనుకోకుండా మరికొంత గౌరవం పెంచేందుకు తనకున్న పరిచయాలతో ఎవరు ఊహించని విధంగా... ఎవరి అంచనాలకు అందని విధంగా ఏకంగా ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ గా చేయడంలో పెండేల రాజు అన్న పెండేల హరికృష్ణ ఎంతో కృషి ఉందనేది జగమెరిగిన సత్యం. తన తమ్ముడు గెలుపు కోసం ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలు, వార్డులో ఉన్న అన్ని వర్గాల సహకారం, పార్టీ నేతలు, కార్యకర్తల కృషి, వాణిజ్య, వ్యాపార వర్గాల ప్రోత్సాహం అన్ని సంస్టి కలయిక వల్లే ఇల్లందు 17వ వార్డు కౌన్సిలర్ గా పెండేల రాజు గెలవడంతోపాటు ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఏది ఏమైనా తమ్ముడిని ఒక గౌరవప్రదమైన పదవిలో ఉంచాలని అన్న ఆరాటం, తపన వేరసి ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ గా పెండేల రాజు అయ్యేందుకు అన్న పెండేల హరికృష్ణ కృషి, రాజకీయ చతురత, ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని పట్టణ ప్రజలతో పాటు ఆ వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు.

# షైన్ కాలేజీ హవా...

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థులు

## 95 పర్సెంటైల్‌కు పైగా మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ

## 28 మందికి 85 పైగా పర్సెంటైల్స్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):




జేఈఈ మెయిన్స్-2026 ఫలితాల్లో షైన్ విద్యా సంస్థల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబర్చారు. 95.23, 95.22 పర్సెంటైల్స్ సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారని సంస్థ చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు దిలీప్ కుమార్ రావు, ఆడారి కవిత, కుమార్ రమేష్ సంయుక్తంగా తెలిపారు. సంస్థలో చదువుతున్న విద్యార్థుల్లో ప్రశాంతి 95.23 పర్సెంటైల్ (260310378274), ఎం. దీక్షిత్ 95.22 (260310461749), రూప శ్రీ లక్ష్మి 94.51 (260310231876), ఆర్. సౌరబ్ వర్మ 94.23 (260310210843), కె. అభిలాష్ 92.38 (260310551812), వి. మాధురి 92.11 (260310590178), జి సిద్దు 92.09 (260310265638) పర్సెంటైల్స్ సాధించారు. మరో 28 మంది విద్యార్థులు 85కు పైగా పర్సెంటైల్స్ సాధించి ప్రతిభ చాటారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణ, నిరంతర మాక్ పరీక్షలు, ప్రత్యేక శిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సంస్థ నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల విజయంలో ఐఐటీ పూర్వ విద్యార్థులు మూగల రమేష్ యాదవ్, ప్రిన్సిపల్స్ మారబోయిన రాజా గౌడ్, శ్రీనివాస్, ప్రశాంత్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల మార్గదర్శకత్వంతో రానున్న పరీక్షల్లోనూ మరిన్ని ర్యాంకులు సాధిస్తామని సంస్థ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు సరికాదు

మొదటిపేజీ తరువాయి..

వివాహానికి ముందు ఏర్పరచుకునే శారీరక సంబంధాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ఒక వ్యక్తి గురించి పూర్తిగా తెలియకుండా లైంగిక సంబంధంలోకి వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన ధర్మాసనం, పెళ్లికి ముందు ఎవరినీ సులభంగా నమ్మకూడదని స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలు చేయడానికి కారణమైన కేసు వివరాల్లోకి వెళితే.. 2022లో ఒక మ్యాట్రిమోనీ సైట్ ద్వారా ఒక యువతికి ఓ యువకుడు పరిచయమయ్యాడు. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి, పలుమార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. అయితే, సదరు యువకుడికి అప్పటికే రెండు పెళ్లిళ్లు అయ్యాయని బాధితురాలికి ఆలస్యంగా తెలిసింది. దీనిపై ఆమె నిలదీయగా, తమకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను బయటపెడతానని అతడు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు అతనిపై అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ఒకరి గురించి పూర్తి సమాచారం లేకుండా అంతటి సాన్నిహిత్యం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. పెళ్లి పేరుతో జరిగే ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోర్టు ఈ సందర్భంగా గుర్తు చేసింది.

## 19న ఢిల్లీకి సీఎం రేవంత్ బృందం

మొదటిపేజీ తరువాయి..

అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది.

# కన్ను మూసిన శతాధిక వృద్ధురాలు, ఇంద్రవెల్లి పోరాట యోధురాలు మడావి జంగుబాయి

### సంతాపం వ్యక్తం చేసిన రాజ్ గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్య క్షుడు సోయం, సంఘాల నాయకులు

### నేడు స్వ గ్రామం కన్నాపూర్ లో అంత్యక్రియలు

ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):
భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, పోరాడి ఎందరో మంది అమరులైన ఇంద్రవెల్లి ఘటనలో గాయాలతో బతికి బయటపడ్డ శతాధిక వృద్ధురాలు మడావి జంగుబాయి మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో 1981లో ఆదివాసి గిరిజనుల పై పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేకమంది ఆదివాసి గిరిజనులు మృతి చెందారు. అందులో నుంచి అనేక మంది ఆదివాసి గిరిజనులు తప్పించుకొని గాయాలతో బయటపడ్డారు. అందులో అప్పటి ఇంద్రవెల్లి మండలంమారుమూల గ్రామం ప్రస్తుతం సిరికొండ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన మడావి జంగుబాయి (105) గాయాలతో బయటపడి తన స్వగ్రామంలో అప్పుడు తల దాచుకొని జీవించింది. ఆమెకు ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందలేదు. కనీసం ప్రభుత్వం వృద్ధురాలు, వీడో పెన్షన్ లాంటివి కూడా లభించలేదు. ఎన్నో వినతి పత్రాలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఆమెకు ప్రభుత్వం కనికరించ లేకపోయింది. ఆమెకున్న ఒకే ఒక కుమారుడు గత లోనే 15 సంవత్సరాల క్రితం చనిపోవడంతో కోడలు, కుమారుడి పిల్లలు (మనుమలు) వద్ద నివశిస్తున్న ఈ శతాధిక వృద్ధురాలు జంగుబాయి అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున కన్ను మూశారు. జల్, జంగల్, జమీన్ కోసం ఇంద్రవెల్లిలో వేలాది మంది ఆదివాసి గిరిజనులు 1981 ఎప్రిల్ 20 న సమావేశమైని నదిస్తున్న తరుణంలో ఒక్కసారిగా పోలీసులు విరుచుకుపడి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఎందరో మంది గాయాలతో బయటపడగా వందలాదిమంది అక్కడే మృతి చెందారు. ఈ పోరాటంలో జంగుబాయి పోలీసుల కాల్పుల నుంచి తప్పించుకున్న వారిలో ఒకరు. ఈమెకు కుడి చేతికి పోలీసు తూటాలు తగిలాయి. అయినప్పటికీ ఆమె బయటికి పొక్కకుండా నాటు వైద్యంతో ఆ గాయాన్ని నయం చేసుకుంది. అప్పటి నుంచి ఆమె ఒక చేతు పనిచేయక పోయినప్పటికీ ఒకే ఒక చేతితో ఆమె తన నిత్య కార్యక్రమాలు కొనసాగిస్తూ ఇంతకాలం కాలం వెళ్లదీసింది. గతంలో పలుమార్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా దివ్య దేవరాజన్ కొనసాగిన సమయంలో పలుసార్లు ఆమెను కలిసి ఇంద్రవెల్లి ఘటన వివరాలు ఈమె ద్వారా తెలుసుకున్నారు. ఇంద్రవెల్లి ఘటన నుంచి తప్పించుకున్నట్లు అప్పటి కలెక్టర్ దివ్యాదేవరాజన్ కు తెలియడంతో ఆమె ప్రభుత్వం నుంచి వచ్చే పలు రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అంతలోనే ఆమె ఇక్కడి నుండి బదిలీ కావడం వల్ల జంగుబాయికి ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. ఈ విషయం ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా ఉన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి కూడా ఆదివాసి గిరిజనులు తీసుకుపోయారు. జంగుబాయికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



అయినప్పటికీ ఇంత వరకు ఇంద్రవెల్లి పోరాట యోధురాలు అయిన జంగుబాయికి ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందలేదు. గత రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లికి వచ్చిన సందర్భంలో ఇచ్చిన వినతి పత్రం మేరకు ఆమెకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇంద్రవెల్లి మృత వీరుల కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయం మాత్రమే జంగుబాయికి దక్కింది. ఇంద్రవెల్లి కాల్పుల్లో గాయాలతో బయటపడ్డ జంగుబాయిని పార్లమెంటు సభ్యునిగా గెలుపొందిన తరుణంలో ప్రస్తుత రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు తన జేబు నుంచి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఆమెకు అందజేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక సాయం ఆమెకు కానీ ఆమె కుటుంబానికి గాని అందలేదు.

### జంగుబాయి సేవలు మరువ లేనివి మాజీ ఎంపీ సోయం బాపూ రావు నేడు స్వగ్రామంలో జంగుబాయి అంత్యక్రియలు

జల్ జంగల్ జమీన్ కోసం జరిగిన పోరాటంలో జంగుబాయి పాత్ర కీలకమని ఆమె ఆదివాసి గిరిజనులకు చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు అన్నారు. జంగుబాయి మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. జంగుబాయి మృతి పట్ల ఆయన తీవ్ర విచారణ వ్యక్తం చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇంద్రవెల్లి పోరాటయోధురాలు

మడావి జంగుబాయి మృతి చెందినట్లుగా తెలియడంతో పలువురు ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

ఆమె మృతి పట్ల విచారణ వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నేడు బుధ వారం సిరికొండ మండలం కన్నాపూర్ స్వగ్రామంలో ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.

## మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ ఛైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీలో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రత్యూష కేసులో సిద్దార్థరెడ్డికి చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్దార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్దార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్దార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది.






## కృత్రిమ మేధ కళ్లద్దాలు

మొదటిపేజీ తరువాయి..

చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో భారత్‌లో ఏఐ సమిట్ జరుగుతోంది. ఏఐ ప్రయాణంలో భారత్ ముందు వరుసలో నిలిచిందని, దాని పురోగతి.. లక్ష్యం, బాధ్యతలను ప్రతిబింబిస్తుందని ఇప్పటికే మోదీ పేర్కొన్న సంగతి తెలిసిందే. బెంగళూరు కేంద్రంగా 2023లో వివేక్ రాఘవన్, ప్రత్యూష్ కుమార్ ఈ సర్వం ఏఐని స్థాపించారు. గ్లాసెస్ గురించి ప్రత్యూష్ ఒక వీడియోను షేర్ చేశారు. ఆ గ్లాసెస్‌కు 'సర్వం కేజ్' అని పేరుపెట్టారు. ఆ తర్వాత మోదీ ఆ అద్దాలను ధరించిన ఫొటోను షేర్ చేశారు. 'వాటిని ధరించిన మొదటి వ్యక్తి ఎవరో తెలుసా..? ప్రధానమంత్రి' అని ప్రత్యూష్ తన పోస్టులో రాసుకొచ్చారు. అది ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో దిగిన చిత్రంగా తెలుస్తోంది. సర్వం కేజ్ కళ్లద్దాలను భారత్‌లోనే అభివృద్ధి చేశామని కుమార్ వెల్లడించారు. ఇది తొలి స్వదేశీ ఏఐ హార్డ్‌వేర్ అని పేర్కొన్నారు. 'ఇది యూజర్ రియల్ వరల్డ్‌లో చూసేవాటిని గమనిస్తుంది.. అర్థం చేసుకుంటుంది.. ప్రతిస్పందిస్తుంది.. క్యాప్చర్ చేస్తుంది' అని వాటి పనితీరు గురించి వివరించారు. త్వరలో వాటికి చాట్ ఫీచర్‌ను కూడా తీసువస్తామని చెప్పారు. ఏఐ గ్లాసెస్‌ను తమ అవసరాలకు అనుగుణంగా కస్టమైజ్ చేసుకోవచ్చు. మేలో ఈ ప్రొడక్ట్ మార్కెట్‌లోకి రానుంది.ప్రపంచవ్యాప్తంగా ఈ స్మార్ట్ గ్లాసెస్ పై ఆసక్తి పెరుగుతోంది. మెటా ఇప్పటికే 'రేబ్యాన్ మెటా' పేరిట గ్లాసెస్‌ను లాంచ్ చేసింది. 2025లో 7మిలియన్ల గ్లాసెస్‌ను విక్రయించింది. త్వరలో యాపిల్ సంస్థ కూడా ఈ తరహా గ్లాసెస్‌ను తీసుకురానుంది. భారత వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఏఐ నమూనాలపై పనిచేస్తోన్న సంస్థల్లో సర్వం కూడా ఒకటి.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967